THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	..	14-00
8 నెలలకు	..	7-00
విడిగా కాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	..

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంస్కృతాన్ని దేశ అధికార భాష చేయాలి

బొంబాయి, ఫిబ్రవరి 24

దేశ అధికార భాషగా సంస్కృతాన్ని చేయాలని బొంబాయి పూనా సంస్కృత పండితులు నేడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హాంగెస్ తదితర పార్టీల నాయకులను అభ్యర్థించారు.

సంస్కృతం మృతభాష అని నెత్తుకొనడం కష్టమైనదని అన్నాదురై ప్రిపాయాన్ని విడనాడాలని ఇరువది సంవత్సరాలలోగా ప్రస్తుతం దేశంలో ఇంగ్లీషు వాడబడుతున్నట్టుగా సంస్కృతాన్ని అభివృద్ధి పరచవచ్చని వీరు రాష్ట్రపతికి, ప్రధాని శ్రీ శాస్త్రికి, శ్రీ కామరాజ్ మరియు ఇతర రాజకీయ పక్షాల నాయకులకు పంపిన టెలిగ్రామ్‌లో వివరించారు.

సంపుటి 18 సంచిక 54 • హైదరాబాదు 25 ఫిబ్రవరి, 1965 గురువారం 4 పేజీలు 7 • స్థాపితం: 1926 రి. నెం. H 92

1965-66 రాష్ట్ర బడ్జెటులో రు. ఆరుకోట్ల 70 లక్షల లోటు

శాసన సభలో శ్రీ చెన్నారెడ్డి మండలిలో శ్రీ నూకల రామచంద్రారెడ్డిచే బడ్జెట్ ప్రతిపాదనల సమర్పణ

రెవెన్యూ ఆదాయం రు. 154.53 కోట్లు: ఖర్చు రు. 161.23 కోట్లు

(గోలకొండ పత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 24

1965-66 సంవత్సరానికి రు. 6.70 కోట్ల లోటు బడ్జెటును నేడు శాసనసభలో రాష్ట్రార్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రవేశపెట్టారు.

ఈ నూత్న సంవత్సర బడ్జెటులో కొత్తపన్ను లేమీ విధించబడలేదు. ఆదాయం 154.53 కోట్లుగాను ఖర్చు 161.23 కోట్లుగాను చూపబడింది. వర్తమాన సంవత్సరపు సవరించబడిన బడ్జెట్ అంచనాల ప్రకారం ఆదాయము 142.69 కోట్లు, వ్యయం 150.23 కోట్లు.

ఈబడ్జెటులో ఏప్రిల్ నుండి అఫ్టాయిపన్ను రద్దుకు, వినోదపుపన్ను హెచ్చింపునకు ఉద్దేశించబడింది. కిందటేడు కన్న ఆదాయంలో కనిపిస్తున్న 1.34 కోట్ల పెరుగుదలకు అనువుగా వివిధ ప్రజాపర పద్దుల కింద 11 కోట్ల వ్యయాధిక్యం కూడా కేటాయింపబడింది.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశము ఈ ఉదయము ప్రారంభమై ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి బడ్జెట్ ప్రతిపాదనల అనంతరం మార్చి 1 వ తేదీ ఉదయం 8-30 కు వాయిదా పడింది. డా॥ చెన్నారెడ్డి తెలుగులో తమ బడ్జెట్ ప్రసంగాన్ని (50 పేజీలు) గంటన రసేపు చదివారు.

బడ్జెటుపై సాధారణ చర్చ మార్చి 1 నుండి 5 వరకు సాగుతుంది. బడ్జెట్ పద్దుల ఓటింగుకు 20 రోజులు కేటాయించబడ్డాయి. అని మార్చి 6, 8 నుండి 18, 15 నుండి 20, 20 నుండి 27, 29, మార్చి 27 నుండి 64-65 సంవత్సరపు సప్లిమెంటరీ డిమాండ్లు ప్రవేశపెట్టబడి 30న చర్చించబడుతాయి. మార్చి 31న ఈ సప్లిమెంటరీ డిమాండ్లు, అప్రాపి హేషన్ బిల్లులపై ఓటింగ్ జరుగుతుంది.

నేడు శాసన మండలిలో రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి బడ్జెటును ప్రవేశపెట్టారు. తిరిగి మార్చి 2 నుండి 5 వరకు మండలిలో బడ్జెటు చర్చ జరుగుతుంది.

బడ్జెట్ ప్రసంగం

బడ్జెట్ విషయాలను ప్రస్తావించటానికి ముందు స్వర్గీయ పండిత జవహర్‌లాల్ నెహ్రూ దివ్యస్మృతికి రాష్ట్రార్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి అంజలి ఘటించారు. ఇలాటి మహాపురుషునికి మృత్యువు అనే మాట తప్పించరన్నారు. ఆయన ప్రాణదీపం ఆరిపోయినా ఆయన తెలిపిన జ్ఞాన జ్యోతులు ఆరిపోవటమనేది లేదని డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలను, శక్తిసామర్థ్యాలను సంప్రదాయాలను నిర్మించటానికి పరిపాలనాధికారి డిటేతేనన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ డా॥ చెన్నారెడ్డి తమ బడ్జెటు ప్రసంగంలో 1964 సంవత్సరంలో మొత్తం మీద సాధారణ ఆర్థిక పరిస్థితి స్థిమితంగానే ఉందన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి 5.10 పాయింట్లు పెరిగింది. పరిశ్రమల రంగంలో 14 పాయింట్లు పెరిగింది. ఉత్పత్తి పెరిగినప్పటికి ఆర్థికమైన కారణాలవల్ల సమస్యలవల్ల ధరలు కూడా పెరిగాయి.

రాష్ట్రంలో వరదబాధితులకు తగిన సహాయం కలిగినదనూ, రైతులకు, కొద్దిమందికు, కాలువలు వగైరాల నిర్మాణపు మరమ్మతులకోసమూ ప్రభుత్వం రూ. 4.7 కోట్లు ఖర్చుచేయ సంకల్పాలను మంజూరు చేసింది. ఇందులో సగం ఈ యేడాది ఖర్చు అవుతుంది. మిగతా మొత్తాలకు వచ్చే యేడాది బడ్జెటులో కేటాయింపు చేయవలసి వస్తుందని డా॥ చెన్నారెడ్డి ప్రస్తావించారు.

ఆహార పరిస్థితి

ఆహారపు కొరతవలన, ముఖ్యమైన ఆహార పదార్థాల ధరల పెరుగుదల వలన ఇటీవల దేశం ఎంతో ఆందోళన చెందింది. ఈ పరిస్థితి అనేక కారణాల వలన దాపరించింది. వాతావరణ పరిస్థితి ప్రతికూలముగా వుండటం, వర్తకులు, ఉత్పత్తిదారులు దొంగచాటుగా ధాన్యాలను నిల్వచేయటం, అలాగే కొంపకు వినియోగదారులుకూడా నిల్వ చేయటం, ఇలాటి పరిస్థితులు ఏర్పడినపుడల్లా, ఈ అదను చూసుకొని స్వప్రయోజనాలను సాధించుకోవాలనుకొనేవారు మన సమాజంలో దరదృష్టవశాత్తు వున్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి తీసుకుంటున్న చర్యల ఫలితంగా పరిస్థితి మెరుగుపడుతోంది.

అయినా మనకు కావలసిన ధాన్యం కన్న అవసరముగా పండించుకోగలుగుతున్నాం. సుమారు 7 న్నర లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి ఎగుమతి చేయటానికి సంకల్పించాం. కాగా స్థానిక అవసరాల దృష్ట్యా సుమారు 2 న్నర లక్షల టన్నుల బియ్యాని, అత్యవసర సమయాల్లో ఉపయోగపడేందుకై నిలవ చేయటానికి కూడా నిర్ణయించామని ఆర్థికమంత్రి అన్నారు.

ఉద్యోగ పరిస్థితి

ఉద్యోగ సాధక కేంద్రాల ద్వారా 87,577 మందికి ఈ సంవత్సర ఉద్యోగాలు లభించినట్టి గత సంవత్సరంలో 28,588 మందికి దొరికినవని ఆర్థిక మంత్రి తెలిపారు.

మూడవ ప్రణాళిక

రాష్ట్రపు మూడవ ప్రణాళిక మొత్తం వ్యయం రూ. 312.63 కోట్లకు పెంచటం జరిగింది. ప్రణాళిక మొదటి మూడుసంవత్సరాల్లో జరిగిన నిరర్థకపు ఖర్చు రూ 165.45 కోట్లదాకా ఉండవచ్చు అంటే మిగతా రెండు సంవత్సరాలలో రూ. 147.21 కోట్లకు ఖర్చుచేయవలసి వుంటుందని డా॥ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

1964-65 సంవత్సరపు వార్షిక ప్రణాళికలో రూ. 72.54 కోట్లకు కేటాయింపు జరిగిందనీ కొన్ని ముఖ్య పాలకుల విషయంలో పనివేగాన్ని మందగించకుండా వుంచేందుకుగాను ఈ మొత్తాన్ని రూ. 79.48 కోట్లకు పెంచాలని నిర్ణయించబడినదనీ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనముగా రూ. 4 కోట్లు, తుంగభద్ర ఎగువకాలువ ప్రాజెక్టుకు రూ. 1.50 కోట్లు వ్యవసాయ కార్యక్రమాలకు రూ. 1.44 కోట్లు కేటాయించారనీ ఇక 1965-66 విషయములో రూ 10.88 కోట్లు ఖర్చుపెట్టాలని ఉద్దేశించాలనీ ఇందులో మొదట్లో నిర్దేశించిన మొత్తము రూ. 81.15 కోట్లు. పోతే మిగతా రూ 19.18 కోట్లు ఈ క్రింద పద్దు ప్రకారం వినియోగం అవుతుందనీ డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

మూడవ ప్రణాళిక

ప్రాజెక్టు ప్రాంతపు అభివృద్ధి	1.05
తుంగభద్ర ఎగువ కాలువ	1.78
శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు	4.
ఎగువ సీలేరు థర్మల్ పథకం - మొదటిదశ	1.
కొత్తగూడెం థర్మల్ పథకం - మొదటిదశ	2.40.

మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రభావపు ప్రత్యక్ష ఫలితంగా రాష్ట్రపు రెవెన్యూ ఖర్చు 1960-61 లోని రూ. 84.93 కోట్లనుంచి 1965-66 లో రూ. 161.23 కోట్లకు పెరిగింది. అంటే పెరుగుదల 100 కి సుమారు 90 పాళ్లు ఉన్నదన్నమాట.

అయితే రాష్ట్రపు రెవిన్యూలు కూడా 1960-61 లోని రూ. 85.29 కోట్లనుంచి 1965-66 లో రూ. 154.53 కోట్లకు పెరిగినట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు.

సవరించిన అంచనాలు

1963-64 సంవత్సరం రు. 7.97 కోట్ల మిగులుతో ముగిసిన దనీడాక్టరు చెన్నారెడ్డి తెలియజేశారు.

1964-65 సంవత్సరానికి మొదటి అంచనాల మొత్తం రు. 186 కోట్లు. కాగా రెవిన్యూ వసూళ్ళ సవరించిన అంచనాల ప్రకారం, ఇప్పటి మొత్తం రూ. 142.69 కోట్లు వుంటుందన్నారు.

1964-65 బడ్జెట్ అంచనాలలో రు. 185.86 కోట్ల రెవిన్యూఖర్చుకు కేటాయింపు చేయబడింది ఇందులో రు 23.55 కోట్లు ప్రదేశాలలోని అభివృద్ధి పథకాలకై ప్రత్యేక పద్దుకై సవరించిన అంచనాప్రకారం ఇప్పుడు మొత్త ఖర్చు రు. 150.28 కోట్లు ఉంటుంది. అంటే పెరుగుదల రూ 14.87 కోట్లుఅని ఆర్థికమంత్రి అన్నారు.

యస్. టి. టి. ల కరువుభత్యాన్ని పెంచిన దుకలన, ఈ సంవత్సరము రూ. 4 కోట్లు అదనపుఖర్చు జరిగింది. వరదబాధితుల సహాయార్థము కేంద్ర ప్రభుత్వ సహాయంలభించేలోపు వెంటనే రూ. 2.19 కోట్లను సమకూర్చవలసి వచ్చింది. ఈపద్దులన్నీపోను, మొదట్లో రూ. 15 లక్షల మిగులు వుండుదనుకొన్న సంవత్సరం ఇప్పుడు రూ. 7.54 కోట్ల రెవిన్యూ తరుగుతో ముగుస్తుందని అనుకుంటున్నామని డా॥ చెన్నారెడ్డి వివరించారు.

ఈవర్తమాన సంవత్సరంలో పట్టుబడి వినియోగానికి రూ. 84.89 కోట్లు కేటాయించబడినై. కాని సవరించిన అంచనాల ప్రకారము ఇప్పుడు ఇది రూ. 44.17 కోట్లకు పెరిగినదన్నారు.

(రెండవ పేజీచూడు)

రాష్ట్ర బడ్జెటును ప్రతిపాదిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి

ఏప్రిల్ 1 నుండి ఆఫ్టాయి రద్దు

శాసనసభలో ఆర్థికమంత్రి డా. చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాదు, ఫిబ్ర 28

ఆఫ్టాయిపన్నును ఏప్రిల్ 1 నుండి రద్దుపరచడానికి ఈ ఆదాయంలోపాన్ని భర్తీ చేయడానికి మునిసిపాలిటీలకు అవసరమైతే పన్నుపరిహార, ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

నేడే విషయాన్ని ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి బడ్జెట్ ప్రవేశ పెడుతూ తెలియజేశారు. హైదరాబాద్ కార్పొరేషన్ తెలంగాణా ప్రాంతంలోని కొన్ని నగర పురపాలక సంఘాలు ప్రస్తుతం ఆఫ్టాయిను విధిస్తున్నాయి. దీనిమూలముగా లభించే నికర ఆదాయము దీనికి సంబంధించిన పరిపాలనా ఖర్చుకు తగినంతగా కూడా లేదు. రైతులకు కొద్దిపాటి వ్యాపారులకు వినియోగదారులకు దీనివలన చాలా ఇబ్బందిగాను చికాకుగాను ఉంటోంది. ఈ ఆఫ్టాయిను కన్న రాష్ట్రము పన్ను పై సర్ఛార్జినయినా భరించటానికి సిద్ధముగా ఉన్నామని కొందరు వ్యాపారులు కూడా సూచించారు.

కాబట్టి ఈ ఆఫ్టాయిను 1965 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి రద్దు చేయవలసినదిగా హైదరాబాద్ కార్పొరేషనుకూ, మిగతా పురపాలక సంఘాలకు సూచించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే వీటికి నష్టపరిహారం యివ్వబడుతుంది. ఇదుకావలసిన ధనాన్ని సమకూర్చటానికి ప్రభుత్వం అమ్మకపు పన్ను, వినోదపు పన్ను క్రిందులో కొన్ని సర్దుబాట్లను గురించి ఆలోచించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వినోదపు పన్ను హెచ్చింపు

ఆర్థిక ప్రాంతాలలోనూ, హైదరాబాద్‌లోనూ ప్రస్తుతం వినోదపుపన్ను 20 శాతంనుంచి 88 శాతం వరకూ తెలంగాణాజిల్లాలలో 16 2/3 శాతం నుంచి 25 శాతం వరకూ విధించబడుతోంది. స్థానిక సంస్థల ఆర్థిక వనరులను మరింత పుష్టిపరచే దుకై వినోదపుపన్ను రేట్లను ఇంకా పెంచాలని నిర్ణయించారు. వివరాలురూపొందించబడుతున్నట్లు మంత్రి తెల్పారు.

వచ్చే ఫసలీనుండి రెండు భూమి రెవెన్యూ రేట్లు ఆంధ్రలో పెంచి తెలంగాణాలో స్థాయికి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి దని కూడా ఈ బడ్జెటు ప్రతిపాదన సందర్భంగా ఆర్థిక మంత్రి తెల్పారు.

నెహ్రూ విహార్

రాజధాని నగరం మధ్యన, నీలం యితే పల్లికు గార్డెన్స్‌లో ఒక నెహ్రూ విహార్‌ను, గ్రంథాలయం, పార్కులు, సమావేశ మందిరం వగయిరా సౌకర్యాలతో ఏర్పాటు చేయటానికి కావలసిన స్థలాన్ని కేటాయించాలని ప్రతిపాదించబడినట్లు కూడా ఆయన తెలిపారు. ఇందుకు రెండవ ప్రాథమిక కార్యక్రమానికయి వచ్చే బడ్జెట్‌లో రూ. 8 లక్షల మొత్తం కేటాయించబడింది.

పే కమిషన్

కొంతకాలం క్రితం ముఖ్యమంత్రి మాటయిచ్చినట్లు, రాష్ట్ర ప్రభుత్వము ఒక హైకోర్టు జడ్జిని ఏకవ్యక్తి పే కమిషన్‌గా నియమించటానికి నిర్ణయించిందనీ వివరాలు రూపొందించబడుతున్నాయనీ ఈ కమిషన్ తన నివేదికను తమ దృక్పథాలను తెలియజేసే దుకు తగిన అవకాశాలను సమకూరుస్తుందనీ కూడా శ్రీ చెన్నారెడ్డి స్పష్టపరిచారు.

రెవిన్యూశాఖామంత్రి అధ్యక్షతన ఒక పరిపాలన సంస్కరణల సంఘాన్ని ప్రభుత్వం ఇదివరకే ఏర్పాటు చేసి ఉంది.

అనేకసంవత్సరాలుగా కొనసాగుతూ వస్తున్న కార్యక్రమాలను కూడా పరిశీలనా మంజూరు చేయవలసిన అవసరము వుండటము వల్ల, జాప్యాలు వాటిల్లకుండా ఆమోదం కోసం తగుకూడా వనరులను మంజూరు చేయవలసిందిగా ఆయా శాఖల అధికారులకు అధికారమివ్వాలని నిర్ణయించినట్లు తెలియజేశారు.

ఇంగ్లీషుకోసం సాగింపుపై నెహ్రూ ఇచ్చిన హామీలు

అమలుకు తీసుకొన వలసిన చర్యల గూర్చి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఇంగ్లీషును సహ అధికార భాషగా కొనసాగించుటపై స్వర్గీయ ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టడానికి, అధికార భాషా చట్టానికి సవరణను తెచ్చుటతోపాటు తీసుకోవలసిన ఇతర చర్యలను గూర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని కాంగ్రెసు వర్కింగు కమిటీ మూడు రోజుల చర్చలఅనంతరము నేడు పెలువరించిన మూడు పేజీల తీర్మానములో సిఫారసు చేసింది.

సాధ్యమైనంత త్వరితముగా అఖిల భారత సర్వీసులకై జరుగు పరీక్షలను హిందీ, ఇంగ్లీషు, తదితర ప్రముఖ ప్రాంతీయ భాషలలో నిర్వహించాలని అభ్యర్థులకు ఈ భాషలలో దేనినయినా యెన్నుకోవటానికి స్వేచ్ఛ యివ్వడం లని కూడ ఈ తీర్మానములో సూచించబడినది.

శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలను అమలు పరచుటలో పార్టీ దృఢ నిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తూ, త్రిభాషా సూత్రాన్ని కొన్ని రాష్ట్రాలు ఆచరణలోకి తేలేకపోవటం కాంగ్రెసు వర్కింగు కమిటీ విచారము వెలిబుచ్చింది. జాతీయ సమైక్యతా సమావేశములో రూపొందించబడిన ఈ త్రిభాషా సూత్రం దేశమంతా అంగీకారము పొందినదని, దీనిని సమర్థన తముగా అమలుపరచాలని నొక్కి చెప్పింది.

ఈతీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడిందని కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ టి. మ్మన్ విలేకరులకు తెలిపారు.

ప్రయాణీకుల చార్జీల హెచ్చింపు ప్రతిపాదనపై విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

నేడు రాజ్యసభలో రైల్వే బడ్జెటుపై కొనసాగించబడిన చర్చలో ప్రయాణీకుల భారీలలో ప్రతిపాదించబడిన హెచ్చింపు

ఉపసంహరించబడాలని, మూడవ తరగతి పెట్టెలలో జనసమ్మర్దము తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులకు ఇతోధికంగా సౌకర్యాలు కల్పించబడాలని పేర్కొనుండి సభ్యులు సూచించారు.

జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయి రైల్వే మంత్రి ఆదాయం తక్కువ అచనావేసి, ప్రయాణీకుల పయి భారము పెంచుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఎస్. నంపూరైల్వే ప్లాట్ ఫారాలపై నానాటికి పెరిగిపోతున్న రద్దీతగ్గించడానికి ప్లాట్ ఫారం టికెట్టు వెల పెంచాలని సూచించారు.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెసు సభ్యుడు కొత్త రైల్వే మార్గాలను నిర్మించే కార్యక్రమాలు త్వరిత పరచబడాలనికోరుతూ, తమ రాష్ట్రి ఈ విషయములో నిర్లక్ష్యం చేయబడినదని, రాష్ట్రములో అన్ని ముఖ్య వ్యాపార కేంద్రాలు రైల్వే మార్గాలతో కలపబడాలని చెప్పారు.

కాశ్మీరుకు చెందిన మరొక కాంగ్రెసు సభ్యుడు పఠాన్‌కోట, జమ్ముల మధ్య నిర్మించబడిన రైలుమార్గము ఇంకా విలంబన జరుగుచున్నదనగా పూర్తిచేయబడాలని అభ్యర్థించారు.

పెట్రోలు అండ్ నేచురల్ గ్యాస్ పార్టీ సభ్యుడు శ్రీ డి. పి. దేశాయ్ రైల్వే మండలాలు ఆర్థిక, పరిపాలన అవసరాల దృష్ట్యా మాత్రమే నిర్ణయించబడాలని అన్నారు. రేపు కూడా చర్చ కొనసాగగలదు.

ఆర్థికమంత్రి తెలిపారు

పరిణామాల పథకాలవలన అధికమయిన ఆర్థిక వ్యవహారాల దృష్ట్యా ప్రెజిడెన్సీ, సబ్-ప్రెజిడెన్సీలను మరింత పటిష్టవంతం చేయాలని ఉన్నది. ప్రస్తుతం కొన్ని జిల్లా ప్రధానకార్యాలయాలలో మాత్రమేసబ్-ప్రెజిడెన్సీ ఉన్నయి. వీటిమూలముగా జిల్లా ప్రెజిడెన్సీలకు పని పడిపోతగ్గుటమేగాక, పంపిణీలుకూడా సకాలములో వెంటనే జరుగగలవు. ఇప్పుడు లేని ప్రదేశాలలో ఈ సబ్-ప్రెజిడెన్సీలు ఏర్పాటు చేయాలని సంకల్పించబడినదని కూడా ఆయన తెలిపారు.

పూంఛ్ ప్రాంతంలో భారతీయ స్థావరాలపై పాక్ కాల్పులు

జమ్ము, ఫిబ్ర 24

పూంఛు పాత్రలోని పెటికోట్ వద్ద నున్న భారతీయ స్థావరాలపై పాకిస్తానీ సైన్యాలు తొమ్మిది వేళ మెషీన్‌గన్ కాల్పులు కాల్చాయని ఇక్కడకు నిన్నటి రోజున చేసినవార్త నుట్టి తెలుస్తోంది.

పాకిస్తానీ సైన్యాలు భారత సరిహద్దుదాటి లోనికి చొచ్చుకొని వచ్చాయనీ కాని భారతీయులు తిరుగు కాల్పులు సాగించటంతో పారిపోయారని వార్త.

మరోవార్త ప్రకారం దక్షిణ మెంధార్ ప్రాంతంలో భారత సరిహద్దు కాపలావారితో సంఘర్షణలో ఒక పాక్ సైనికుడు చనిపోయాడు; ముగ్గురు గాయపడ్డారు.

పాకిస్తానీ సైనికులు 18 సార్లు యుద్ధవిరమణ రేఖను దాటివచ్చారు.

పశ్చిమ బెంగాల్ ఎగువ సభలో గలభా

కలకత్తా, ఫిబ్ర 24

ఉపాధ్యాయుల ప్రతినిధులు అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులతోసహా నేడు పశ్చిమ బెంగాల్ శాసన మండలిలో నిరాహారదీక్ష చేసి అరనగము, గోలకొండ వల్ల సమావేశం నిర్ణీత సమయానికి ముందుగానే వాయిదా వేయవలసినది.

పశ్చిమ బెంగాల్ అంతటా ఉపాధ్యాయులు పనిమానేసి వేతన హెచ్చింపు ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధికై ఈనెల 19వ తేదీను డి ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనవల్ల కళాశాలలు, పాఠశాలలు మూసివేయబడినవి.

కచ్ పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుపై పాకిస్తాన్ కన్ను

అహ్మదాబాదు, ఫిబ్రవరి 24

కచ్ పశ్చిమ పాకిస్తాను సరిహద్దులో మూడు వందలమైళ్ళ పొడవునా 20 మైళ్ళ వెడల్పు భూ భాగం తమకు చెందాలని కొత్త వాదాన్ని లేవదీస్తున్నదే కాని ఆ భూమి పాకిస్తాను ఆక్రమణలో లేదని నేడు గుజరాత్ శాసనసభలో తెలపబడినది.

గుజరాత్ రాష్ట్ర హోం మంత్రి హితేంద్ర దేశాయి శాసన సభలో ఒక ప్రకటనచేస్తూ ఇండియా-పాకిస్తాన్ సమావేశం ప్రతినిధుల ఉపక్రమ స్థాయి సమావేశంలో పాకిస్తాన్ ఈ స్థలాయిమును నేనిస్తు ఈ వాదనను నిరాకరించవలసేకాక ఆ ప్రాంతంలో పోలీస్ కావలా పెంచబడినదని తెలిపారు. ప్రతిపక్షనాయకుడు తెలిపినట్లు భారత భూభాగములో పాకిస్తాన్ ఎట్టి రోడ్డు నిర్మించలేదని శ్రీ దేశాయి అన్నారు.

10 వేలకు నలుగురు తగ్గారు

పదేళ్ళ కుటుంబ నియంత్రణ కృషి ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్ర 28

మన దేశములో పదేళ్లుగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు సాగుతుంటే జననాల రేటులో కనిపించిన తగ్గుదల 10 వేలకు నలుగురు.

1951-56 లో కుటుంబ నియంత్రణ తొలుత ప్రారంభించారు. అప్పటి జననాల రేటు వెయ్యికి 41.7; 1961 లో ఈ రేటు 41.8

రాజ్యసభలో నేడీ విషయాన్ని కేంద్రారోగ్య మంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ తెలిపారు.

కెన్యాఎం.పి. కాల్చివేత

నైరోబీ, ఫిబ్రవరి 24

కెన్యా పార్లమెంటు సభ్యుడు శ్రీ పిథొడగామని టో నేడు ఉదయము అతని గృహము ముందర కాల్చివేయబడ్డాడు.

ప్రచురణ ఆగిపోయిన "డెయిలీ ప్రాన్సిల్" పత్రిక ఎడిటరుగా పనిచేసిన శ్రీ పిటో గత సంవత్సరం శాసన సభకుఎన్నుకోబడ్డాడు. 'మావ్ మావ్' ఆందోళన కాలములో అప్పటి పాలక ప్రభుత్వముచే ఆయన చాలా సంవత్సరములు జైలులో ఉంచబడ్డాడు. గుర్తు తెలియని హంతకులకై పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు.

ముఖ్యమంత్రుల సమావేశం సంతృప్తికరం

ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

ముఖ్యమంత్రుల సమావేశం సంతృప్తికరం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చర్చలు చాలాఫలప్రదంగా ఉపయోగకరంగా జరిగాయని చెప్పారు.

ఈ సమావేశ ఫలితాలపట్ల ముఖ్యమంత్రులు సంతోషాన్ని ప్రకటించారని ప్రధాని అన్నారు. భాషాసమస్య పయి పరిష్కారాయం ఉండాలని అభిప్రాయాలు తప్పకుండ అభిప్రాయాలరూపొందించాలని ముఖ్యమంత్రులు భావిస్తున్నారన్నారు ప్రధాని.

జవుళి పారిశ్రామిక వేతన నిర్ణాయకసంఘం

హైదరాబాదు, ఫిబ్ర 24

జవుళి పారిశ్రామిక రిత్తీయ కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సమావేశము యీ నెల 25, 26 తేదీలలో హైదరాబాదులో యీ సంఘం కార్యాలయములో జరుగుతుందని సంఘం కార్యదర్శి ప్రకటించారు. జవుళి పరిశ్రమలో పనిచేసే సిబ్బంది వేతన వ్యవస్థను మరోసారి సవరించే విషయమై పరిశీలన జరిపే దుకు యీ వేతన నిర్ణాయక సంఘాన్ని భారత ప్రభుత్వం నియమించిన విషయం పాఠకులకు విదితమే.

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టు

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టులో (వేతనం: రు. 110-4-150-5-175-ఇవి-6-205-ఇవి-7-240 మరియు మూమూలు అలవెన్సులతో) టైమ్ స్కేల్ గుమాస్తాల వర్గమునకు రిక్రూట్ మెంటుకై దరఖాస్తులు కోరబడుచున్నవి. మహిళా అభ్యర్థినులు కూడా అర్హులు.

విద్యాయోగ్యతలు:- అభ్యర్థి మెట్రిక్యులేషన్ లేక సమానమైనపరీక్ష లేక హయ్యర్ సెకండరీ లేక పదవిన సమానమైన పరీక్ష ప్యాస యి వుండవలెను.

వయస్సు:- 1-1-1965కు 18 సం. తక్కువ 28 సం. ఎక్కువ వయస్సు కలిగి యుండకూడదు. షెడ్యూల్డు తరగతులు/ షెడ్యూల్డు జాతులకు 5 సం. ఉన్నత వయఃపరిమితి సడలింపు గలదు. నిబంధనల ప్రకారం కొన్ని వర్గములకు కూడా ఉన్నత వయఃపరిమితి సడలింపు గలదు.

అర్హులైన అభ్యర్థులు షెడ్యూల్డు తరగతులు / జాతులరిజర్వేషన్ బట్టి 2వ పేరాలో పేర్కొన్న పరీక్షలో పొందిన మార్కుల మొత్తము శాతం పద్ధతిపైన మరియు ఉన్నత విద్యా యోగ్యతలకు మరియు క్రీడలకు లోనస్ మార్కుల కలుపుకొని యోగ్యత ప్రకారం ఎన్నిక చేయబడును.

అంచనా ఖాళీలసంఖ్య 40 దాని నుండి షెడ్యూల్డు తరగతులకు 6, షెడ్యూల్డు జాతులకు 6 పదవులు రిజర్వు చేయబడినవి. ఖాళీల సంఖ్య మార్పునుబట్టి వుండును. ఎన్నికైన అభ్యర్థులకు నియామకములోపు 8 మాసముల కాలం శిక్షణ నొసగబడును. శిక్షణ అలవెన్సు క్రింద నెలకు రు. 50/- చెల్లించబడును. గ్రేడులో ఖాయము చేయుటకు పూర్వము ఇంగ్లీషులో నిర్వహించబడే డిపార్టుమెంటల్ నిబంధనలు, రెగ్యులేషన్లలో పరీక్ష ప్యాసగుటకు హాజరు కావలెను.

అభ్యర్థులు డిస్ట్రిక్టు మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్-33. కార్యాలయమునుండి నిర్ణీత ఫారములపొంది దరఖాస్తులు పంపవలెను. పూర్తి చేసిన దరఖాస్తులు కోరబడిన డాక్యుమెంట్ల జతపరచి నేరుగా కాని లేక సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిద్వారా లేక ప్రభుత్వ సర్వీసులోవున్న అభ్యర్థులు తమ కార్యాలయ అధికార్ల ద్వారా 25-3-1965 సా॥ 5-0 గం. లోపు యీ కార్యాలయానికి అందజేయవలెను. పొరపాట్లువున్న దరఖాస్తులు గడువు తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును.

DA-6 (648)/64.

రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళన

హైదరాబాదు, ఫిబ్ర 24

రాష్ట్రంలో వివిధ ప్రాంతముల నుండి ఇక్కడందుచున్న వార్తల బట్టి హిందీవ్యతిరేకోద్యమం ఇంకాపూర్తిగా అణగినట్లు తెలుచున్నది.

కడప జిల్లాలోని ముదుకూరులో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలవిద్యార్థులు 600, పంచాయతి సమితి పాఠశాలకు చెందిన 250 మంది, మహమ్మడన్ ఉన్నత పాఠశాల నుండి 200 మంది కలసి హిందీ వ్యతిరేక, నినాదాలు చేస్తూ నిన్న శాంతియుతంగా హర్తాళ్ చేశారు. ఊరిలో అన్ని హోటళ్ళు, దుకాణాలు మూయబడ్డాయి. విద్యార్థులు ఒక బస్సును కొంతసేపు అటకాయించారు. "శాస్త్రి పదిపోవాలి" అంటూ అరుస్తూ, ప్రధాని దిష్టి బొమ్మను తగలబెట్టారు.

అనంతపురం జిల్లాలో పెద్దపప్పూరులో ఉన్నత పాఠశాల విద్యార్థులు నిన్న ఊరేగింపు లేవదీశారు.

ఉరవకొండ విద్యార్థులు ఫిబ్రవరి 26 వరకు ప్రదర్శనలు నిలిపివేయుటకు నిశ్చయించారు.

గుత్తిలో విద్యార్థులలో సగంమంది మాత్రమే నిన్న తరగతులకు హాజరు అయ్యారు.

కర్నూలులో ఉస్మానియా కళాశాల తప్పిస్తే, మిగిలిన కళాశాలలు, పాఠశాలలు మామూలుగ పనిచేశాయి.

చిత్తూరు జిల్లాలో కుప్పంలో 400 విద్యార్థులు ఊరేగింపు లేవదీసి హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు. కాని పెద్దల మాటలు పాటించి తరగతులకు హాజరయ్యారు. .....

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, ఫిబ్ర 24

అంచనాల సంఘమువారు ఫిబ్రవరి 27 వ తేదీన సా॥ 8 గంటలకు హైదరాబాదు శాసనసభా భవనాలలోనికమిటీ గదిలో సమావేశమై లోగడ అంచనా కమిటీల నివేదికలలో పొందుపరచబడినసిఫార్సులకు సంబంధించిన అమలు నివేదికలను పరిశీలిస్తారు. ఎల్జిస్లేటివ్ బోర్డుకు సంబంధించిన నివేదికలో చేర్చే నిమిత్తమై, మాచర్లసిమెంటుఫ్యాక్టరీ నుంచి రావలసి వున్న బకాయాల విషయంలో వీరు సిఫార్సులు కూడా చేస్తారు.

చాంద్రక్రోధి సంవత్సర మాఘ కృష్ణ దశమి తె 6-25 మూల తె 4-28 ఉద 10-20 మొ 12-9 వరకు పునః రా వ 2-37 మొ 4-26 వరకు (శాలివాహన శకము: 6-12-1886) 25-2-1965 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26-2-1965 గురువారము

తిరిగి నాగ విద్రోహులతో సంప్రదింపులు

-:o:-

శ్రీ జయప్రకాశ్ నారాయణ, రెవరెండ్ మైకేల్ స్కాట్ల సంయుక్త నాయకత్వాన శాంతిసంఘం ఆధ్వర్యంలో నాగవిద్రోహులతో నాగభూమి సమస్యా పరిష్కారము కొరకు శాంతియుత సంప్రదింపులు జరుగుచున్నవి. కొద్దిరోజుల పాటు వాయిదా పడిన యీ సంప్రదింపులు తిరిగి మొన్న ఖెన్సా అనే గ్రామంలో ప్రారంభమైనవి; యింతవరకు సంప్రదింపులు యీ గ్రామంలో జరుగలేదు. చేడెమానుండి సంప్రదింపులస్థలం ఖెన్సాకు మార్చబడినది. ఇంతకు ముందువలెనే యిప్పుడు గూడ కేంద్రప్రభుత్వ ప్రతినిధి వర్గానికి మొన్నటివరకు విదేశాంగశాఖ కార్యదర్శిగా పని జేసిన శ్రీ గుండేవియా నాయకత్వం వహించుచున్నారు. నాగ విద్రోహులకు, కేంద్రప్రభుత్వానికి మధ్య సంఘర్షణల విరమణ సంధి జరిగి యిప్పటికి నాలుగయిదు నెలలు గడచినవి; యీ సంధిని యిప్పటి వరకు ఒకటి రెండు పర్యాయాలు పొడిగించుట జరిగినది. ప్రస్తుత ఒప్పందము ప్రకారము సంఘర్షణల విరమణ సంధి వచ్చేనెల ఆరవ తేదీ నాటికి పూర్తి కాగలదు. బహుశః మొన్న ప్రారంభమైన శాంతి సంప్రదింపుల ఫలితాల మీద యీ సంధి పొడిగింపు ఆధారపడి ఉండగలదు.

ప్రస్తుతము కొనసాగుచున్న శాంతియుత సంప్రదింపులు సఫలమయి, భారత దేశములోని అంతర్భాగముగా నాగభూమి సమస్య కొక శాశ్వతమైన పరిష్కారము కుదురడమే అందరికిని కావలసినది. నాగభూమిలో పది సంవత్సరాలనుండి తీవ్రమైన సంఘర్షణలు జరుగుచున్నవి; గెరిల్లా పద్ధతుల ద్వారా మెరపుదాడులుచేసి, దుండగాలు, దోపిడులు, దౌర్జన్యాలు, హింసాత్మక కృత్యాలు జరిపి నాగ విద్రోహులు నాగభూమిని రక్తసిక్తమైన రణరంగముగా మార్చివేసినారు. నాగ ప్రజలు శాంతి కొరకు తహతహలాడుచున్నారని; శాంతియుతముగా నాగ సమస్య పరిష్కారము కావలెనని నాగ ప్రజలు గాఢముగా వాంఛించుచున్నారని యిటీవల నాగ భూమిలో పర్యటించి వచ్చిన మన పార్లమెంటు సభ్యులు తెలిపినారు. పది సంవత్సరాలపాటు నాగ విద్రోహుల హింసాత్మక కృత్యాలవలన పలు బాధలకు గురియైన నాగప్రజలు శాంతి కొరకు తహతహలాడడము లో యెంతమాత్రము ఆశ్చర్యములేదు. నాగ ప్రజలు రాజకీయ సుస్థిరతను, ఆర్థిక, సాంఘిక అభ్యున్నతిని, శాంతిని అభిలషించడము అత్యంత సహజము.

కాని నాగ విద్రోహుల శాంతి వాంఛ అనుమానాస్పదమైనది. నాలుగయిదు నెలల నుండి శాంతియుత సంప్రదింపులు జరుగుచున్నప్పటికిని ఫలితాలుమాత్రము కనుపించడము లేదు. నాగవిద్రోహులు తమ మొండి వైఖరిని విడిచిపెట్టడం లేదు. నాగ జాతి, భారత జాతి రెండును విభిన్నమైనవనియు, నాగభూమి భారత దేశములో అంతర్భాగము కాదనియు, నాగభూమికి ప్రాతినిధ్యము వహించెడిది తానేననియు, ప్రభుత్వము తమచేతిలోనే ఉన్నదనియు నాగ విద్రోహులు వాదించుచున్నారు. ఈ వాదనలన్నిటికి పరోక్షముగా "శాంతి సంఘము" ప్రోత్సాహము, సహకారము లభ్యమగుచున్నవి ఎన్ని వివరణలు ప్రకటించినప్పటికిని రెవరెండ్ మైకేల్ స్కాట్లు, శ్రీ జయప్రకాశ్ నారాయణల ప్రవర్తన, మాటలు మనకు అనుకూలముగా కనుపించడము లేదు. ఒకవైపున శాంతియుత సంప్రదింపులు జరుపుచున్నప్పటికిని మరొకవైపున నాగవిద్రోహులు తమ డిమాండ్లన్యాలనుగాని, సంఘర్షణ ప్రయత్నాలను గాని విరమించడము లేదు. క్రిందటి అక్టోబరులో పాకిస్తాను సరిహద్దులలోనికి ప్రవేశించిన పదిహేడునూర్ల నాగ విద్రోహులు సైనికశిక్షణను పొంది, సాయుధులై తిరిగి నాగభూమిలో అడుగుపెట్టుచున్నారని వార్తలు అందుచున్నవి. ఇది చాల తీవ్రమైన విషయము; నాగ విద్రోహులకు విదేశాల నుండి భారీ యెత్తున అత్యాధునికమైన ఆయుధాలు సరఫరా చేయబడుచున్నవి. ఈ విషయాలన్నిటిని గమనించి కేంద్రప్రభుత్వము నాగ విద్రోహులను అణచి పెట్టడానికి అప్రమత్తతతో మెలగవలసి యుండును.

—....

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని మూడు పాళ్ళు పూర్తి

బడ్జెటు ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావన

హైదరాబాదు, ఫిబ్రవరి 24

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధి అన్ని రంగాలలోనూ పాగిపోతోందనీ రాతి పని, కాంక్రీటు పనిలో 100కి 72 పాళ్ళు ముగిసిందనీ రెండు వైపుల ముఖ్య పెద్ద కాల్వల త్రవ్వకం ఇంచుమించు 100కి 42పాళ్లు పూర్తి అయిందనీ ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి తమ బడ్జెటు ప్రసంగంలో నేడు రాష్ట్రశాసనసభయందు వెల్లడించారు. నీటిపారు ప్రయోజనాల పత్వర సిద్ధికై అయకట్టు అభివృద్ధి పథకాలు కూడా రూపొందించబడుతున్నవన్నారు.

ప్రాజెక్టు పని వేగాన్ని త్వరిత పరిచేందుకై కేంద్రప్రభుత్వం రూ. 18 కోట్లవరకు అదనపు ధనాన్ని సమకూర్చింది. ఇందులో రూ. 4 కోట్లు ప్రస్తుత సంవత్సరంలో ఖర్చుఅయినై మిగతా రూ. 9 కోట్లకు వచ్చే ఏడాది బడ్జెటులో కేటాయింపు చేయబడింది. ఇది మామూలుగా రూ. 9కోట్లనుంచి రూ. 10 కోట్లదాకా వుండే సాలు సరి అదనముగా వినియోగమయ్యే మొత్తం. కేంద్ర ప్రభుత్వపు సహాయం ఫలితంగా, 1966 జూన్ నాటికి సుమారు 5.8 లక్షల ఎకరాలకు కావలసిన నీటివసరును సమకూర్చుటానికి వీలవుతుంది. ఈ సంవత్సరం రూ. 1.5 కోట్లు 1965-66 లో రూ. 1.7 కోట్లు అధిక కేటాయింపు చేయటంతో కుంగభద్ర ఎగువ కాలవ పనికూడా ముందట్లో అనుకున్న దానికన్న వేగంగా సాగిపోతోంది. ఇది కాక పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు కూడా తగిన కేటాయింపులు చేయబడినట్లు మంత్రి తెలిపారు. మిగతా భారీ, మధ్యరకం నీటిపారు పథకాలపట్ల కూడా తగుశ్రద్ధ చూపబడుతోంది. అలాంటి పథకాలన్నిటికి తగుమొత్తాలు కేటాయించబడినవి.

.....

కంపెనీలా సవరణ బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

1956 సంవత్సరపు కంపెనీల చట్టానికి తేబోయే సవరణలో 75 సంవత్సరాల వయస్సుగలవారు పబ్లిక్ కంపెనీ లేక ప్రయివేటు కంపెనీ డైరెక్టరుగా ఉండ వీలులేదన్న నిబంధన చేర్చబడుతుంది. ఈ సవరణ బిల్లుపై జాయింటు కమిటీ సిద్ధంచేసిన రిపోర్టులో తదితరం వెల్లడి చేయబడినది.

పలుశాఖల కేటాయింపులు: ప్రగతి

డా॥ చెన్నారెడ్డి బడ్జెట్ విశేషాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా ఋణంక్రింద వసూళ్లు, పంచాల ఫలితంగా సంవత్సరాంతాన నిలవరపు పెరుగుదల గత సంవత్సరపు ఇదే సమయంలోకన్న రూ. 44.18 కోట్లు ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

డిపాజిట్లు, ఋణాలు, అడ్వాన్సులు పన్నెన్సు చెల్లింపు పద్దులక్రింద వ్యవహారాల ఫలితముగా నికరవ్యయము రూ. 2.58 కోట్లు వుండవచ్చు.

కాగా ఈ యేడాది రూ.7.97కోట్ల మిగులుతో ప్రారంభమైందన్నారుగా రూ. 1.9 కోట్ల తరుగుతో ముగుస్తుందని అనుకోవచ్చునని డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు.

65-66 బడ్జెట్ అంచనాలు

1965-66 బడ్జెట్ అంచనాల ప్రకారము మొత్తం రెవిన్యూ రూ.164.58 కోట్లు వుంటుందనీ 1964-65 సవరించిన అంచనాల ప్రకారం మొత్తము రూ. 142.69 కోట్లు అనీ అంటే పెరుగుదల రూ. 11.84 కోట్లు అనీ ఈ పెరుగుదల రాష్ట్ర ఎక్సైజు సుంకాలు (కోట్లతో) 0.68, మోటారువాహనాల పన్నులు 0.40, అమ్మకపు పన్ను 1.50 వడ్డీ 2.51, యూనియన్ ఎక్సైజు సుంకాలు 1.08, కేంద్రంనుంచి సహాయపు గ్రాంట్లు 5.26, ఇతర అంశాలు 0.45 ద్వారా లభించిందనీ డా॥ చెన్నారెడ్డి చెప్పారు.

ఖర్చు బడ్జెట్‌లో రెవిన్యూ శాఖ క్రింద రూ. 161.28 కోట్ల వ్యయము కేటాయించబడిందన్నారు. 1964-65 సవరించిన అంచనాల మొత్తము రూ. 150.28 కోట్లు.

1964-65లో పోలిస్తే 1965-66 మామూలు ఖర్చులో కనబడే పెరుగుదల ప్రధానముగా.

విద్య (కోట్లలో) 2.68, వైద్యం, ప్రజారోగ్య వసతులు 0.92, నీటిపారు 1.18 అని డా॥ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

1965-66 రెవిన్యూ అంచనాల ప్రకారము తరుగు రూ. 6.70 కోట్లు ఉంటుంది. ఈయేడాది సవరించిన అంచనాల ప్రకారము తరుగు రూ. 7.54 కోట్లు అనీ ఆయన వెల్లడించారు.

వచ్చేయేడాది ప్రణాళిక, ప్రణాళికేతర పథకాల క్రింద పెట్టుబడి వినియోగము రూ. 55.72కోట్లు ఉంటుందన్నారు.

వివరాలు ఇవి: నాగార్జున సాగర్ ప్రాజెక్టు(లక్షల్లో) 1,800, కర్నూలు-కడప కాలవకు 80, తుంగభద్ర ఎగువకాలవ 860, రాజోలిబండ మళ్ళింపు పథకం 26, కడం ప్రాజెక్టు 15, పోచంపాడు ప్రాజెక్టు 137, ఇతర పథకాలు 666, ఎగువ పీలేరు జల- విద్యుచ్ఛక్తి పథకం 500, శ్రీశైలం జల-విద్యుచ్ఛక్తి పథకం 458, బలిమెలా 150, ఇతర పథకాలు 13. (రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డుద్వారా నిర్వహించబడు పథకాలు వీటిలోచేర్చబడలేదు.) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ 100, రోడ్డు రవాణా కార్పొరేషన్ 78, పెట్రోలియమ్, తదితర భవనాల నిర్మాణాలు 100, ఇతర పథకాలు 11.

అప్పులు

మొత్తము అప్పులు రూ. 94 87 కోట్లు ఉండవచ్చు. ఇందులో రూ. 80.38 కోట్లను పాత బుణాల చెల్లింపునకు వినియోగించి, మిగతా మొత్తాన్ని పెట్టుబడి కార్యక్రమానికై ఖర్చుచేయాలని ఉన్నదన్నారు

డిపాజిట్లు, అడ్వాన్సుల మూలంగా ఖర్చులు నికరంగా రూ. 9.72 కోట్లు ఉండవచ్చునన్నారు.

ఈ సంవత్సరము రూ. 10.20కోట్ల తరుగుతో ముగియవచ్చు. ఇందులో కొంతభాగము ప్రభుత్వపు గిల్టు ఎడ్జెడ్ సెక్యూరిటీల ద్వారా భర్తీ చేసుకొనవచ్చు భూమి రెవిన్యూ, అమ్మకము పన్ను, ఎక్సైజు సుంకాలు, తక్కావీ అడ్వాన్సులు, వ్యవసాయ కార్యక్రమాలకు, పరిశ్రమలకు ఇచ్చే ఋణాలు వీటికింద రావలసిన బకాయిమొత్తాలు ఉన్నవి. వాటిని త్వరగా వసూలుచేసి మిగతా తరుగునుకూడా భర్తీ చేసుకోవాలని ఉన్నది. బడ్జెట్‌లో నిర్దేశించిన యావత్తు ఖర్చుకు తగిన వసతులను సమకూర్చుకోవాలనే ప్రభుత్వ సంకల్పమని ఆర్థికమంత్రి తెలియజరిచారు.

మూడవ ప్రణాళిక ప్రారంభము నాటికి రూ. 218.76 కోట్లుగా నున్న ప్రభుత్వపు ప్రజాఋణ బాధ్యత 1966 మార్చి అఖరుకు రూ. 482.09కోట్లకు పెరగ వచ్చునని ఆయన అన్నారు.

అందుకని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఋణాలపై వడ్డీని నిర్మాణ శాలలో వసూలుచేయకుండా వాయిదా వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో "మోరటోరియమ్"ను మంజూరుచేసే పథకాన్ని రూపొందించ వలసిందిగా మూడో ఫయినాన్స్ కమిషన్ కూడా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫార్సుచేసింది. అయినా దురదృష్టవశాత్తు కేంద్ర ప్రభుత్వము మన యీ ప్రాజెక్టుకు 1962 సంవత్సరాన్ని దాటి మోరటోరియమ్ గడువును విస్తరించటానికి యింకా సుముఖంగా లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిమిత్తమయి ఇంతవరకు తీసుకున్న ఋణముపై సాలుసరి వడ్డీ యిప్పటికి సుమారు రూ 8 72 కోట్లు వుంటుంది. తత్ఫలితముగా రాష్ట్ర ఆర్థిక వసతుల పరిస్థితి కొంచెం క్లిష్టముగానే వుంది. అయినా ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వము తగు పరిష్కార మార్గాన్ని కనిపెట్టగలదనే ఇచ్ఛ ఆశిస్తున్నామని ఆర్థికమంత్రి వివరించారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం కృషిపట్ల ఆర్థిక మంత్రి నిరుత్సాహం కనబరిచారు.

రాష్ట్రములో జరుగుతున్న అభివృద్ధి కృషిని గురించి ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి తమ బడ్జెట్ ప్రసంగములో వివిధ రంగాలకు సంబంధించిన వివరాలు అందజేశారు.

విద్య

ప్రణాళికలో నిర్దేశించిన ప్రధాన లక్ష్యాలను సాధ్యమయినంతవరకు కొనసాగించటములో తోడ్పడేదుకుగాను ప్రణాళికా వినియోగాన్ని రూ. 15.75 కోట్లనుంచి రూ.18.10 కోట్లకు పెంచటము జరిగింది. బడ్జెటు సంవత్సరములో అదనముగా వెయ్యి మంది ప్రాథమిక ఉపాధ్యాయులను నియమించాలని సంకల్పించాం. సెకండరీ విద్యారంగానికి కూడా తగుశ్రద్ధ చూపబడుతూనే వుంది. ఈపద్దుల క్రింద లక్ష్యాలను కొద్దిగా అధిగమించటము కూడా జరిగింది.

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు అధీనములో నున్న సాధారణ స్కూలరు పిల్లల ధనం క్రమసంవత్సరము రూ. 16,51 లక్షలు ఉండేది. దానిని ఈ యేడాది రూ. 84,88 లక్షలకు పెంచటం జరిగింది. ఈ మొత్తం ఇకా వచ్చేయేడాది రూ. 40 లక్షలకు పెంచబడింది. ఈ స్కూలరుపిల్లలను నెలసరి వర్ధమాన డిమాండు ప్రాపు ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి లాగా ఆయా శాఖాధిపతులు కాక ఆయా విద్యాసంస్థల అధిపతులే ప్రతిభర్తృప్యాన్ని ఇచ్చే స్కాలరుపిల్లలను తిరిగి మంజూరు చేయగలిగేట్టుగా వారికి అధికారమివ్వాలనే ఆలోచనఉన్నది, స్కాలరు పిల్లలను త్వరగా యివ్వటానికి, ఒకే విద్యార్థి ఒకేసమయంలో వివిధ వ్యవస్థల నుండి ఒకటి కన్న ఇకెక్కువ స్కాలరుపిల్లలను పొందకుండా నివారించటానికి (కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన) జాతీయ స్కాలరు పిల్లలను ఋణాల పద్ధతి స్కాలరు పిల్లలను దృష్టిలో పెట్టుకొని అర్హతగల విద్యార్థులకు సకాలములో స్కాలరు పిల్లలను మంజూరు చేసేందుకుగాను వివిధశాఖల అధిపతులతోనూ ప్రభుత్వ ప్రతినిధులతోనూ కలిపి ఒక బోర్డును స్థాపించాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయటానికి, ఉన్న పాఠశాలల అప్‌గ్రేడింగుకు వచ్చే యేడాది బడ్జెటులో రూ. 10 లక్షల ప్రత్యేక కేటాయింపును నిర్ణయించబడింది.

కొత్త పాఠశాలలకట్టడాలను నిర్మించేందుకై పంచాయతి సమితులకు గ్రాంట్లనిచ్చేందుకై మరొక వంద లక్షలను కూడా సమకూర్చారు.

ప్రతిభావంతులయిన విద్యార్థులను ప్రోత్సహించుటకుగాను హైస్కూలు పరీక్షలలో ప్రథమ స్థానాలను పొందే మొదటి ముగ్గురు విద్యార్థులకూ స్కాలరు పిల్లలను ఇచ్చే నిమిత్తం వచ్చే యేడాది బడ్జెటులో 8 లక్షల రూపాయలు ప్రత్యేకముగా కేటాయించబడినవి. ఈ స్కాలరు పిల్లలు నాలుగు సంవత్సరాలపాటు ఉంటవి. వృత్తి విద్యకు సంబంధించిన సందర్భములో ఆరు, ఏడు ఏళ్ళకు లేదా డిగ్రీకోర్సు అయితే నాలుగు ఏళ్ళ వ్యవధికి ప్రతి స్కాలరుపిల్లకు వర్తిస్తుంది. అలాంటి విద్యార్థులను తయారుచేసే పాఠశాలలకూ సంస్థలకూ కూడా ప్రోత్సాహం లభిస్తుంది.

1965-66 కార్యక్రమంలో అనంతపురం, కాకినాడ నగరాలలోని రెండు ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలలోనూ పట్టభద్రానంతరం కోర్సులను ప్రారంభించాలని సంకల్పించారు. విశాఖపట్టణము లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పారిశ్రామిక కార్మికులకుగాను 'పార్టు టయిమ్' డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టాలను కుంటున్నారు. నాగార్జున సాగర్ ఆనకట్ట ప్రాంతములో ఒక కొత్త ఇంజనీరింగు కళాశాలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఉంది. నాలుగవ ప్రణాళికలో విద్యుత్ వైజ్ఞానిక పరిశోధనకు కేటాయింపుల శాతం 10,1 ఉండవచ్చు.

హరిజనులకు ఇళ్ల స్థలాలను సంపాదిరిచేందుకుగాను. కేటాయింపు ఈ బడ్జెట్‌లో రూ.80 లక్షలకు పెంచబడింది. ప్రస్తుత సంవత్సరపు కేటాయింపు రూ.20 లక్షలు.

రాష్ట్రంలో తెలుగు భాషను అధికార భాషగా నిర్దేశించే శాసనాన్ని రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాదిలో ప్రవేశపెట్ట బడవచ్చు.

ప్రజారోగ్యం

రోగులకు ఆహారంక్రింద, మందుల క్రింద, హాస్పిటల్స్‌కు పరికరాల కింద అయ్యే ఖర్చుకు గ్రాంట్లను మరింత ధారాళముగా పెంచటమే కాక, మచ్చు పద్ధతిన రెండు హాస్పిటల్ ఫార్మసీ యూనిట్లను కూడా ఏర్పాటు చేసేందుకయి కేటాయింపు చేయబడింది.

ఖరీదయిన మందులతో సహా అన్ని మందులనూ యన్. జి. ఓ. క్లినిక్కులకు సమకూర్చాలని వుంది. వివిధ ప్రాంతాలలోని హాస్పిటల్ సంఘాలను పునర్నిర్మించాలని కూడా వుంది.

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు రోజురోజూ పెరుగుతున్న జాకిడిని తగ్గించటానికి, డబ్బుకు లభించే గదులన్న గిరాకీని తీర్చటానికి ప్రత్యేకముగా ఒక భవనాన్ని నిర్మించాలని వుంది. దీనికి సుమారు రూ. 12 లక్షలు అవుతుంది. ఇది ఉస్మానియా హాస్పిటల్‌కు ఇన్ పేషంటు వార్డుగా అనుబంధంగా వుంటుంది. ఇదులో సగం మొత్తము వచ్చేయేడాది బడ్జెటులో కేటాయించబడింది. పరికరాలు వగయిరాలకు కావలసిన డబ్బుతో సహా మిగతా మొత్తము ఆ తర్వాత సంవత్సరాల్లో సమకూర్చబడుతుంది.

ఒక ప్రాంతీయ పట్టభద్రానంతరపు వైద్య విద్యా పరిశోధన కేంద్రము హైదరాబాదులో వచ్చే విద్యాసంవత్సరము నుంచి ప్రారంభించ బడుతుంది. ఇందునిమిత్తమై ఉస్మానియా వైద్య కళాశాల భవంతులను, మిగతా సౌకర్యాలను వినియోగించాలని వుంది. అదనముగా ఉస్మానియా హాస్పిటల్‌లో 250 పడకలు, మిగతా హాస్పిటల్స్‌లో సుమారు 150 పడకలు, మొత్తంమీద 4 వందల పడకలు పట్టభద్రానంతర విద్యకు సమకూర్చబడుతవి. ఈ కేంద్ర స్థాపనకు, నిర్వహణకు కావలసిన ధనాన్ని మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్నికోరటమయినది. హైదరాబాదు గాంధీవైద్య కళాశాలలోను, వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలోనూ అదనముగా రెండు ఒక్క 30 సీట్ల చొప్పున పెంచాలని కూడా ఉన్నది.

1966 జూన్ నుంచి నిజామాబాదులో ఒక ప్రాంతీయ వైద్యకళాశాలను ప్రారంభించాలని నిశ్చయించబడింది. ఇదుకు సుమారు రూ. 2 కోట్లు అవుతుంది. కళాశాల, హాస్పిటల్ వగయిరాల నిర్మాణ కార్యక్రమం వచ్చే ఏడాది ప్రారంభం అవుతుంది. ఇందు కవసరమయిన ధనాన్ని మంజూరుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమం క్రింద స్టెరిలైజేషన్ ఆపరేషన్‌లకి, గ్రామీణ ప్రాంతాలలో కేంద్రాలకుగాను మొబైల్ వాన్‌లను సమకూర్చటానికి వచ్చేయేడాది బడ్జెట్‌లో ఎక్కువగా కేటాయింపు చేయబడింది.

క్రొత్త శుద్ధ ఆయుర్వేద పాత్యక్రమం ఏర్పడేలోపు, 1962 నుంచి ప్రవేశాలు జరిమించబడిన నిజామియా తిబ్బీ కళాశాల, ప్రభుత్వ కళాశాల మళ్ళీ ఈ ఏడాది ప్రారంభించబడినై. వ్యాస్ సంఘపు సిఫార్సుల నాధారం చేసుకొని ఏర్పాటైన కొత్త శుద్ధ ఆయుర్వేద కోర్సు, శుద్ధ యునానీ కోర్సు ఈ రెండు కళాశాలలలో ప్రారంభించబడినై. ఒక్కొక్క కళాశాలలోనూ 50 మంది విద్యార్థుల చొప్పున ప్రవేశాలు ఏర్పాటు చేయబడినై.

విద్యుచ్ఛక్తి పథకాలు

1965-66 లో విద్యుచ్ఛక్తి పథకాలకు రూ. 27 8 కోట్ల మొత్తం కేటాయించబడింది. వివరాలు: ఎగువ పీలేరు జల-విద్యుచ్ఛక్తి పథకం రూ. 500 లక్షలు శ్రీశైలంజల-విద్యుచ్ఛక్తి పథకం రూ.588 లక్షలు, కిన్నెరసాని ప్రాజెక్టు రూ. 104లక్షలు, కొత్తగూడెం-పథమదశ రూ. 815 లక్షలు, రామగుండం థర్మల్ పథకం రూ. 200 లక్షలు, బలిమెలా రూ. 150 లక్షలు, తెలంగాణా జల-విద్యుచ్ఛక్తి పథకం రూ. 80 లక్షలు, అంతరరాష్ట్రీయపు ఏర్పాట్లతోసహా ప్రసారము, పంపకం రూ.400లక్షలు. ఇతర చిన్న తరహా పథకములు రూ. 47 లక్షలు.

ఈ ఖర్చులో అధికభాగం రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు భరిస్తుంది. ఇదుకు తగిన మొత్తాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. ఇందుకు అదనముగా బోర్డు తన వసతులద్వారా, అప్పులద్వారా ఇంకమించు రూ. 4 68 కోట్లు సమకూర్చుకొన గలుగుతుంది.

బోర్డు నిర్వహణకై చేసే కేటాయింపులు రూ. 72.75లక్షలు అధికం చేయబడింది. వచ్చేయేడాదిరూ.100 లక్షలు

(4 వ పేజీ చూడుడు)

ప్రణాళికలో చేర్చని కొత్తస్కీములకు 32 లక్షలు

ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 24

ఈరోజున శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీచెన్నారెడ్డి సభ్యులకు అందచేసిన బడ్జెట్ వివరణాత్మక నివేదిక ప్రకారం ప్రణాళికలో చేర్చని కొత్తస్కీములకు 32 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది.

ఇందులో నేరుగా ప్రజలకు ఆసక్తిదాయకమైన స్కీములు: రవీంద్ర భారతి థియేటరు ఆవరణలో మొక్కల పెంపకం (10 వేలు).

గుంటూరు, వరంగలు కేంద్రాల్లో పోలీసు కంట్రోలురూము తెరవటం (1.47 లక్షలు), రాష్ట్రంలో నాలుగు అగ్నినిర్వాపక కేంద్రాలు నెలకొల్పటం, అంటరగరాల్లో అగ్నినిర్వాపక కేంద్రాలకు నూతన సామానులుకొనటము(6 లక్షలు), కాకినాడ హాస్పిటలుకు డీప్-ఎక్సరే యంత్రం కొనటం (2 లక్షలు) ఉస్మానియా, విశాఖపట్నం ఆసుపత్రులలో హాస్పిటల్ ఫార్మసీలను నెలకొల్పటం (2 లక్షలు). ఆస్థాయిరద్దు చేసినందుకుగాను మునిసిపాలిటీలకు అడ్వాన్సు (5 లక్షలు).

....—

తక్కువధరలకు కుటీర పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకం

హైదరాబాదు, ఫిబ్ర 24

హైదరాబాదులోని కుటీర పరిశ్రమల ఎంపోరియమ్‌ను పునర్నిర్మించటం జరిగింది. కొత్త నిర్వాహక సంఘం ఏర్పాటు చేయబడింది. ఎంపోరియంలో మరీ పాతసరుకును ఇప్

నానక్‌రామ్ భగవాన్‌దాస్ సైన్స్ కళాశాల వార్షికోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 24

నానక్‌రాం భగవాన్‌దాస్ సైన్స్ కళాశాలవార్షికోత్సవం నమ్నొసాయంత్రము జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త, శ్రీమతి ప్రేమలతా గుప్త ఆహ్వానింపబడినారు. కళాశాలవిద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీమదన్ మోహన్ రెడ్డి స్వాగతం చెప్పారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. రామకృష్ణరావు కళాశాల వార్షిక నివేదికను, శ్రీ మధుర్ ఆటల సంఘ నివేదికను సమర్పించారు.

శ్రీ ఎల్. ఎన్. గుప్త విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు తమలో తాము ఐకమత్యతను పెంపొందించుకొని దేశైక్యతను పటిష్టం చేయాలనీ ఇంజనీరింగ్ మొదలగు టెక్నికల్ కోర్సులుమనదేశ పురోభివృద్ధికితాటలు కావునవిద్యార్థులుఅధికంగాఆరంగాల్లో పరిపూర్ణత సాధించాలనికోరారు.

ప్రతి పౌరుని సగటు రాబడి పెరగటానికి, సంఘంలో జీవించటానికి వలసిన సౌకర్యాలు పెంపొందించి, పౌరుని జీవన పురోభివృద్ధిని కాంక్షించటానికి, దేశ సంపదలను పెంపొందించటానికి ప్రణాళికలు అమలు జరుపబడుతున్నాయని ఆయన వివరించారు.

శ్రీమతి ప్రేమలతా గుప్త వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

కళాశాల విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ వెంకట రెడ్డి వందన సమర్పణ గావించారు.

తర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు జరుపబడినవి. వాటిలో "ఇంటర్వ్యూ" అనే హాస్య హిందీ రూపకాన్ని, "భజంత్రీలు" అనే తెలుగు రూపకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఫిబ్రవరి 26

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తి పాటలు), 7-20 గాంధి మార్గము 7-45 ఎస్. ఎ. మహద్‌కర్ ఖయాల్, 8-00 అం-వా, 8-15 లలిత సంగీత కె. బి. కె. మోహన్‌రాజు 8-30 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రేలే), 12-15 హైదరాబాదు బి వలె, 12-30 శ్రమికులకార్యక్రమము 1-00 వనితావాణి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 చిత్రసీమ 2-10 ఉ-వా, 2-20 సుబద్ధ సంగీత్, ఎస్. ఎ. మహద్‌కర్,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 'ఆచార్య మహావీర్ ప్రసాద్ ద్వివేది' ప్రసంగం (హిందీ) సుమిత్రానందన్ పంత్ 7-45 హైదరాబాదు బి వలె 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్య సందిని 9-45 ఎస్. ఎ. మహద్‌కర్: ఖయాల్, 10-30 అం-వా.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

64లో రు. 835 కోట్ల సరుకుల ఎగుమతి

ఎగుమతుల హెచ్చింపునకు ఇంకా కృషి జరుగాలని శ్రీ షా

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ శాఖాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశపు సంఘం ఆ శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షతన క్రింద నిన్న ఇక్కడ సమావేశమైనది ఎగుమతుల పెంపుదలకు ఆ మంత్రిత్వ శాఖ చేసిన కృషిని సభ్యులు ప్రశంసిస్తూ, ఎగుమతులను పెంపొందించాలన్న భావము ప్రజలలో కలిగించడానికిచర్యలు తీసుకోవాలనీ, విదేశ మారకద్రవ్యం కొరత రీత్యా అదితరాంత ముఖ్యమనీ సభ్యులు అన్నారు.

1964 లో 835 కోట్ల రూపాయల విలువగల సరుకులు ఎగుమతి అయి, రికార్డు స్థాయి నందుకున్నదనీ, 1963 లోని ఎగుమతుల విలువకంటె ఆ మొత్తం రు. 52 కోట్లు ఎక్కువనీ శ్రీ మనూభాయ్ షా చెప్పారు.

1963, 1964 సంవత్సరాలలో ప్రభుత్వ విధానం రీత్యానూ, సంస్థాగతమైన చర్యల ద్వారానూ 1962లో కంటె 150 కోట్ల రూపాయల సరుకులు అదనముగా ఎగుమతి చేయడం జరిగినదనీ, అందులో 55 కోట్ల రూపాయల సరుకులు ఆసియా దేశాలకూ, 28 కోట్ల రూపాయల సరుకులు జపానుకూ ఎగుమతయినవనీ అన్నారు.

బ్రిటన్‌కు ఎగుమతయిన సరుకుల విలువ అంతకు క్రితం సంవత్సరంకంటె 18 కోట్ల రూపాయలు, అమెరికాకు రు. 29 కోట్ల రూపాయల విలువగల సరుకులు అదనముగా ఎగుమతి అయాయన్నారు. రష్యాకు 47 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి అయిందన్నారు సూడాన్‌కు ఎగుమతి చేసిన సరుకులు విలువ 1962సం॥కంటె 4కోట్ల రూపాయలు ఎక్కువ అవ్వడం వల్ల ఆఫ్రికా దేశాలకు ఎగుమతయిన సరుకుల విలువ రెండు కోట్ల రూపాయల తగ్గింది.

బ్రిటన్ ప్రభుత్వం దిగుమతులపయి ఇటీవల విధించిన మాటికి 15 వంతులు సర్ చార్జి కొంతతగ్గించవచ్చని ఆశింపబడుతున్నదనీ, ఈ సర్ చార్జి మూలముగా బ్రిటన్‌కు భారత దేశ ఎగుమతులు దెబ్బ తిన్నాయనీ శ్రీ మనూభాయ్ షా అన్నారు.

బ్రిటనుకు యిక్కడ దుస్తులూ 32.5 మిలియను గజాల తయారీ వస్త్రాలు యెగుమతి కాగలవనీ, జనపనార ఉత్పత్తుల యెగుమతి విషయములో పాకిస్థాన్ అక్రమపోటీ ఫలితంగా ధర పడిపోయినదనీ, యీవిషయమై సంప్రదింపులు కొనసాగుతున్నాయనీ ఆయన చెప్పారు. భారత ప్రభుత్వం క్రిందటి వారం నాటికి 10 వంతులు దిగుమతుల క్రమ బద్ధపు సుంకం విధించడం వల్ల దిగుమతి చేసుకుంటున్న సరుకులకు బదులు దేశీయ సరుకులను ఎక్కువగా వాడకం చేయడం జరుగుతుందని అన్నారు. విదేశాలలో గిరాకీయెక్కువగా వున్న సరుకులను మనదేశములో వాడకం తగ్గి చవుకని, ఎగుమతి చేయడానికి అవకాశం కలిపిస్తే, విదేశ మారక ద్రవ్యం ఆదాచేయడానికి వీలౌతుందని కూడా ఆయన అన్నారు.

ఉపాధ్యాయులచే పాలపొడి దుర్వినియోగం

జాయింట్ డైరెక్టరు శ్రీ జగన్నాథం ముందలింపు

(గోలకొండపత్రిక విలేఖరి)

భువనగిరి, ఫిబ్రవరి 24

భువనగిరి ఉన్నతపాఠశాలావరణలో 22 వ తేదీన జరిగిన విద్యామహాసభకు జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు శ్రీ సి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ జగన్నాథం సభను పరామర్శించారు. నిర్బంధవిద్య, భాషా ప్రాముఖ్యము, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలు, విశేష దీర్ఘరణ మరియు మధ్యాహ్న భోజనములపై శ్రీ జగన్నాథం ఉపన్యసిస్తూ పాలపొడిని ఉపాధ్యాయులు దుర్వినియోగం చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణలు జరుగుచున్నవన్నారు. ఇటువంటి పనులు అధ్యాపక వృత్తికే కళంకకరమనీ ఈ పాలపొడిని హోటళ్ళ కందజేయుట విచారకరమనీ శ్రీ జగన్నాథం అన్నారు

ప్రతి ఉపాధ్యాయుడు తన జీతములను లెక్కించక తాను కూడ దేశ సంరక్షకునిగా భావించి ఆజ్ఞానులను విజ్ఞానవంతులుగాచేయుటే ధ్యేయంగా కర్తవ్యంగా గుర్తించినవాడే దేశదారిద్ర్యము, నిరక్షరాస్యత, ఆర్థికదుస్థితి, అవినీతి నిర్మూలనమవుతాయని పేర్కొన్నారు. తర్వాత శ్రీ ఎ. వి. కిషన్‌రావు (ఎ.డి.ఓ) కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

"సైనిక ఉన్నతోద్యోగి ఆత్మహత్య"

తన స్నేహితురాలిని కాల్చిన తర్వాత

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

ఈ రోజు ఇక్కడ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని కేఫేలోవున్న భోజనశాలలో ఒక యువ సైనికాధికారి తన "స్నేహితురాలి"ని కాల్చివేసిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడు.

పోలీసు కథనం అనుసరించి సైనిక ఉన్నతోద్యోగి తన 'స్నేహితురాలితో' ఆ కేఫేలో ఈ దుర్ఘటన జరిగేముందు మూడుగంటలసేపు కూర్చున్నాడని తెలుస్తుంది.

సైనిక ఆఫీసర్ పేరు క్యాప్టెన్ రవి పవార్, స్థానిక స్త్రీ కళాశాలలో చదువుతున్న ఆ అమ్మాయి కుమారి సుషమా దుగార్.

కుమారి దుగార్‌ను బుల్లెట్‌గాయాలతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆమె పరిస్థితి 'ఆశాజనకంగా' లేదని డాక్టర్లు చెబుతున్నారు.

హైదరాబాద్‌లో వ్యాపార సంస్థలపై దాడులు

హైదరాబాదు, ఫిబ్ర 24

కేంద్ర ఆర్థిక ముఖ్యాంగ విదేశ మారక డైరెక్టరేటు నగరములోని కొన్ని వ్యాపార సంస్థల కార్యాలయాలపై దాడిచేసి కొన్ని పుస్తకాల స్వాధీనము చేసుకున్నది. ఇవి కొన్ని వేల రూపాయల లావాదేవీలకు సంబంధించినవని భావిస్తున్నది.

లావోస్ విదేశాంగమంత్రి రాక

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

లావోస్ విదేశాంగ మంత్రి ఫెంగ్ ఫోంగ్ సావాన్ నాల్గు రోజుల పర్యటనకై భారతప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఇక్కడికి వచ్చారు ఫోంగ్ సావాన్ భారత విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌ను కలిశారు.

ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమటు

ముఖ్యమంత్రుల సమావేశంపై సేఠ్ గోవిందదాస్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

పార్లమెంటు సభ్యుడు శ్రీ సేఠ్ గోవిందదాస్ ఇన్న లోకసభలో మాట్లాడుతూ మద్రాసులో చెలరేగిన హింసాచారాల తదనంతరం జరుగుతున్న ఈ ముఖ్యమంత్రుల సమావేశం ప్రభుత్వ బలహీనతను బహిర్గతంచేస్తుందని అన్నారు.

ఢిల్లీప్రాదేశిక హిందీ సాహిత్య సమ్మేళన అధ్యర్యాన జరుగుతున్న ఒక సభలో ప్రసంగిస్తూ అధికారభాషా చట్టాన్నిగాని, రాజ్యాంగాన్నిగాని ఈ సమావేశం సవరించాలనే ప్రతిపాదనను ఆమోదిస్తే హింసాచారాలకు తగ్గట్టుగా అవుతుందని ఆయన అన్నారు

శ్రీ సేఠ్ గోవిందదాస్ అభిప్రాయము ప్రకారం హిందీ ప్రజలే రాజ్యాంగసూత్రాన్ని ప్రభుత్వము అమలుపరచడంలో విఫలమైందని అందోళన చెందవలసిన అవసరంవుంది. ఒక వేళ ఇంగ్లీషును కొనసాగించడానికి రాజ్యాంగాన్నిగాని అధికారభాషా చట్టానికిగాని సవరిస్తే తాను ఒక కాంగ్రెసు సభ్యునిగా ఈ ప్రభుత్వముతో తుదివరకుపోరాడుతానని సేఠ్ గోవిందదాస్ ప్రకటించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్ (కాంగ్రెసు) ఈసభకు అధ్యక్షత వహించారు. ఆయన ఇంగ్లీషు తెలిసిన రెండుభాషం ప్రజలే ఈ దేశాన్ని పాలిస్తూఉంటే ఇక దేశానికి భవిష్యత్తులేదని అన్నారు.

ఆయన ఇంగ్లీషులోనే ప్రసంగిస్తూ హిందీమాట్లాడే ప్రజలు హిందీని ప్రచారము చేయడ కోసం సేవాతత్పరతతో దక్షిణానికి వెళ్ళవలసిందని కోరారు

మరో పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే (యస్. యస్. పి) మాట్లాడుతూ కనీసం హిందీ రాష్ట్రాలైనా నిత్యజీవితంలో ఇంగ్లీషువాడకాన్ని గట్టిగా నిషేధించాలని అన్నారు. హిందీనిమాత్రం 'ఇష్టంలేని ప్రజల'పై రుద్దడం తను కోరడంలేదని ఆయన చెప్పారు.

ఆతర్వాత కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ హెచ్. కె. మహతాబ్ శ్రీ శ్యామ్‌లాల్ సరఫ్ తమ ఉపన్యాసాల్లో హిందీప్రజలు హిందీయేతర ప్రజలకు హిందీ ఉద్యమాన్ని గురించి బలవంతంగా కాకుండా నచ్చజెప్పే విధానాన్ని అనుసరించాలని కోరారు.

జనగామలో పేద వాడలవారి ఊరేగింపు

తాసిల్దారుకు ఇబ్బందుల విన్నపం

(మా. వి.)

జనగామ, ఫిబ్ర 24

జనగామ బంచరాయి భూమిలో నివసించుచున్న పేదలను ప్రభుత్వ అధికార్లు బలవంతాన తొలగిస్తున్నందుకుగాను ఆక్షేపణ తెలుపుతూ జనగామ నెహ్రూనగర్‌లో నివసించుచున్న పేదలు ఊరేగింపుతీశారు. ఊరేగింపు తహసిల్ ఆఫీసుకు చేరుకొని లోనికిపోతుండగా పోలీసువారు అటకాయించారు. తహసిల్దారు ప్రజల్ని కలుసుకొనడానికి సమ్మతించి తరువాత వారువెళ్ళి తమ ఇబ్బందులు తెల్పుకున్నారు. తాసిల్దారు పై అధికారులకు తెలుపుతానని పేర్కొన్నారు.

జెనీవాతరహాసమావేశానికి రష్యా సుముఖత

అయితే అమెరికా విమాన దాడులు ఆపుచేయాలని షరతు

మాస్కో, ఫిబ్రవరి 24

వియత్నాం సంక్షోభాన్ని పరిష్కరించటానికి జెనీవాతరహాసమావేశాన్ని పిలవాలనే ప్రధాని కాస్త్రి సూచనను సోవియటు యూనియన్ పూనుకుంటే సూచిస్తున్నట్లు కన్పిస్తూందని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

అయితే ముందు ఉత్తర వియత్నాంపై అమెరికా తన దాడులు నిలుపుదల చేయాలని సోవియటు యూనియన్ కోరుతుంది.

మొన్నటిరోజున సోవియటుప్రధాన మంత్రి శ్రీ కోసిగిన్ ఈ అభిప్రాయాలను భారత రాయబారి వారాలు భారత దేశానికి తెలియ చేశాడని తెలుస్తుంది.

వీరిరువురూ వియత్నాం, భారత సోవియటు కాంధ వ్యాల గురించి చర్చలు జరిపారని కూడా తెలుస్తుంది.

ఒకే ప్రసవంలో ముగ్గురు ఆడపిల్లలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 24

కామారెడ్డి ఎల్లారెడ్డి సివిల్ హాస్పిటల్‌లో నేడు 17 వారు శ్రీమతి పద్మమ్మ అనువామె ప్రసవించగా ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు పిల్లలు, తల్లి క్షేమంగా యున్నారు.

నిర్బంధంలోఉన్న 'కమ్యూనిస్టు' శాసనసభ్యులు:

విడుదల కృషికి సభాపతి నిరాకరణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశము నేటి ఉదయము 11 గంటలకు ప్రారంభమైనది. రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించి జైలులో ఉంచబడిన 22 మంది "కమ్యూనిస్టు" సభ్యులు శాసనసభకు హాజరయే అవకాశము కల్పించేదుకు సభాపతి ప్రయత్నము చేయాలనీ పెద్దుమంత్రి ప్రతిపక్ష సభ్యులు పదేపదే చేసిన సూచనలకు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ నిస్సహాయతను వ్యక్తపరిచారు.

మొదట, కార్యక్రమము ప్రారంభము కాగానే కర్నూలుజిల్లా ధోన్ నియోజకవర్గమును డి ఎం కైన శ్రీ రామభూపాల్ రెడ్డి ప్రమాణము స్వీకరించిన అనంతరం, కాంగ్రెసు సభ్యుల హర్షధ్వానాలు పూర్తి కాగానే స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించబడి జైళ్ళలో ఉన్న 22 మంది "కమ్యూనిస్టు"ల పేర్లు విరిపించారు. జైళ్ళలో ఉన్న ఈసభ్యులను జైలు బయట ఉన్నవారి కుటుంబాలను వారికి ఏ ఇబ్బంది రాకుండా జాగ్రత్తగా కనిపెట్టాలని స్పీకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శాసనసభ సమావేశాలకు హాజరవలసినదిగా రాష్ట్రగవర్నర్ పేర ఈ సభ్యులకు అందచేయబడిన నోటీసులను జైలు అధికారులు కానీ ప్రభుత్వం కానీ అందవలన వారిని సభకు హాజరు పరిచేందుకు ప్రయత్నాలు జరుపటమే కాక ఈ విషయముపై చర్చకుకూడా అనుమతించాలని శ్రీ పుట్ల రామచంద్రారెడ్డి (కమ్యూ) కోరారు.

"మొత్తము ఒక వర్గానికి చెందిన ప్రతిపక్ష మంతటినీ జైలులో పెట్టి ఇదేమి ప్రజాస్వామ్యమండీ" అని శ్రీమతి అరుట్లకమలాదేవి (కమ్యూ) ప్రశ్నించారు

నిర్బంధములో ఉన్నవారిని శాసన సభకు హాజరవ నిచ్చినంత మాత్రాన భారత రక్షణ ఏమీ దెబ్బ తినబోదనీ, అందువలన ఈ 22 మందినీ అసెంబ్లీ కార్యక్రమములో పాల్గొన అనుమతించి ఆతరువాత మళ్ళీ వారిని జైలుకు పంపివేసే గవర్నరు ఉత్తరువులు కూడా పాటించినట్లు ఉండెడిదని ఈ పరిస్థితులలో గవర్నరు ఉత్తరువుల ప్రతిష్ఠ ఏమిటో తమకు గోచరము కావడము లేదని ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పేర్కొనగా సభ్యులకు జారీచేయబడిన నోటీసులు అసెంబ్లీ కార్యాలయము నుండి విడుదలైనవేకానీ, గవర్నరుచే మాత్రము కాదని సభాపతి తెలియ చేశారు.

మద్రాసు హైకోర్టు తీర్పు నొకదానికి ఉదహరిస్తూ నిర్బంధములో ఉన్నవారికి అసెంబ్లీకి హాజరయే అవకాశము కల్పించవలసినదిగానీ, విడుదల చేయవలసినదిగానీ తాము ప్రభుత్వాన్ని కోరదలుచుకొన లేదనీ, తాము కోరిన తరువాత ప్రభుత్వము తమ విజ్ఞప్తి త్రోసి పుచ్చితే తాగుండదని సభాపతి అన్నారు.

నిర్బంధములో ఉన్నవారిని శాసన సభకు హాజరు కానిచ్చిన సంఘటన ఒకటి కేరళలో జరిగినదనీ, అదేమనం కూడా ఎందుకు ఉదాహరణగా తీసుకొన కూడదని శ్రీ టి. కె. ఆర్. శర్మ (నేషనల్ డెమోక్రాట్) ప్రశ్నించారు.

పెద్దసంఖ్యలో ప్రతిపక్షసభ్యులు హాజరు లేకుండా బడ్జెటుపై రాష్ట్రమ తటికి అతిముఖ్యమైన అంశముపై చర్చలు జరుపడము తగదనీ, అందువలన నిర్బంధములో ఉన్నవారిని సభకు హాజరు పరిచేందుకు పునఃప్రయత్నము జరగాలనీ శ్రీ విశ్వేశ్వరరావు (కమ్యూ) సూచించారు.

మాస్కో, ఫిబ్రవరి 24

వేసవి కాలము తొలి దినాలలో ప్రధాని లాల్ బహదర్ శాస్త్రి మాస్కోకు వస్తారని మాస్కో పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

సోవియటు ప్రధానమంత్రి కోసిగిన్ భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ మధ్య జరిగిన సంభాషణలలో తేదీలు కూడా నిర్ణయించినట్లు తెలుస్తుంది. కనీసం పది దినాలయినా శాస్త్రిగారు మాస్కోలో వుంటారని అనుకుంటున్నారు

దీపక్-హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

20వ సంయుక్త వారం
రామదాసు
బసంత్ హైదరాబాద్ — సెలెక్టు బోలారం
ఆటలు: 1-00, 5-00, 8-00

18వ వారం
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)
కా॥ రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, శాంతి, సురేంద్ర, కె. దాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

నేడే ఆఖరిరోజు
శ్రీ కన్నన్ పిక్చర్స్: దొంగ బంగారం
(తెలుగు)
కా॥ రేచిక, ఎం. జి. రామచంద్రన్, వీరప్ప, యం. ఆర్. రాధ, అశోకన్.
దర్శకత్వం: వి. ఎన్. రెడ్డి. సంగీతం: సత్యమ్.
రాజేశ్వర్ సికింద్రాబాద్ ఆటలు: 2-45, 6-15, 9-30
రీగల్ హైదరాబాద్ ఆటలు: 6-30, 9-30
(Jyoti)

16వ దిగ్విజయ సంయుక్త వారం!
మాధవి పిక్చర్సు
పాండవ వనవాసము
దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు
సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు:

6వ సంయుక్త వారం
గమనిక
పూర్వపు ఒడంబడిక ప్రకారం హైదరాబాద్, అమ్ఝుద్ మహల్‌లో నేడే ఆఖరిరోజు ప్రదర్శించబడును.

అనుపమ చిత్రం:
ఉయ్యాల జంపాల
దర్శకుడు: కె. బి. తిలక్.
సంగీతం: పెండ్యాల.
కా॥: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, ప్రభాకర్ రెడ్డి, చదలవాడ, పెరుమాళ్లు, లలితాసత్యం, వాసంతి, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి, లక్ష్మీకాంతం.
జమ్ ఝుద్ సికింద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్
ప్రతిరోజు 2-30, 6-15, 9-30.
అలంకార్ (సికింద్రాబాదు)లో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాటు
3వ వారం శ్రీనివాస్ — రంగల్. —పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

10వ సంయుక్త వారం!
శ్రీ వాణీ ఫిలిమ్స్ వారి: నాదీ ఆడజన్మే
నిర్మాత: ఎస్. వి. రంగారావు. సంగీతం: ఎస్. సుదర్శనమ్.
కా॥: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు, హరనాథ్, ఛాయాదేవి, పెరుమాళ్లు, రమణారెడ్డి.
కమల్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్
ఆటలు: 2-30 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30
మాయ రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.
—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

అనుమతి పొందిన
28
ఉషా కుట్టు మిషన్లు
ఉషా
భారత దేశానికి సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ఉషా సేల్స్ ప్రయివేట్, లిమిటెడ్, కలకత్తా
డివిజనల్ ఆఫీసు: సికిందరాబాద్, ఫోన్: 74878
తెలంగాణాకు సోల్ ఏజంట్లు:
నథూలాల్ జీ
గన్‌ఫౌండ్రీ హైదరాబాద్ ఫోన్: 35118
రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్
మహాత్మాగాంధీరోడ్ పోలీస్ స్టేషన్ వద్ద సికింద్రాబాద్
నిజాంపాహిరోడ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట హైదరాబాద్.
చిక్కడపల్లి గుల్‌పెన్ హోటల్ వద్ద హైదరాబాద్.
ముకరంజాహిరోడ్ వరంగల్
పెట్రోల్ పంపువద్ద నెల్లూరు
గాంధీచౌక్ ఖమ్మం
తెలంగాణా అంతటా డీలర్లు గలరు
(A. A.)

పురపాలక సంఘ కార్యాలయం, మహబూబ్‌నగర్, తే॥ 17-2-65.
ప్రకటన
యిందుమూలమున ప్రజలకు తెలియపరచడ మేమనగా మహబూబ్ నగరము యొక్క క్రొత్తగ అమరి నున్న బాదాపు 25 మున్సిపాలిటీ ప్లాట్లు (ఒక్కొక్కటి 150'×32' గలది) తే 9-3-65 న ఉదయము 10 గంటలకు గంజాలోనే వేలము వేయబడును. తత్సంబంధమైన షరతులు, పురపాలకసంఘ కార్యాలయము నుండి పొందవలెను.
ప్రెసిడెంటు.

జడ్జెట్ ప్రసంగం

(2 వ పేజీ తరువాయి)

అధికం చేయబడింది. అదికాక ఈ పద్దాది రోడ్డు రోలర్ల కొనుగోలుకై పబ్లిక్ వర్క్స్ శాఖకు రూ 50 లక్షల మొత్తం సమకూర్చబడింది. వచ్చే యేడాది కూడా ఇదే మాదిరి కేటాయింపు చేస్తాము.

పరిశ్రమలు

కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన భారత హెవీ ఎలక్ట్రికల్స్ హిందూస్తాన్ మెషీన్ టూల్స్, సింథటిక్ డ్రగ్స్ ఫాక్టరీల్లాంటి ప్రాజెక్టులు సంతృప్తికరంగా సాగుతోంది. ఇవి కేంద్రప్రభుత్వరంగపు ప్రాజెక్టులు. మన రాష్ట్రంలో ప్రస్తావించబడినట్టివి ప్రైవేటురంగంలోని ఇండియన్ డిటోనేటర్స్ లిమిటెడ్ యంత్రాగారంకూడా ఉత్పత్తి వారంభించింది.

సుమారు రు. 12 కోట్లు ఖర్చు అయ్యే శంకుస్మెల్టర్ ప్లాంట్ ఏర్పాటు సందర్భంలో పోలీస్ నిపుణులదళం ఒకటికూడా మనరాష్ట్రాన్ని చూడవచ్చారు. మనరాష్ట్రములో ఒక మెరైన్ డీసెల్ ప్లాంటు, రైలేసిగ్నలింగ్ పరికరాలప్లాంటు, టెలికమ్యూనికేషన్ కేబిల్ యూనిట్టును ఏర్పాటు చేసే విషయమై కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆంగ్లో-అమెరికన్ కాన్సోర్టియము సభ్యులు వచ్చే కొలదివారాల్లో విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాల స్థలం బాగోగులగురించి తుదిసిఫార్సు చేస్తారు.

ప్రైవేటు రంగంలో హిందూస్తాన్ ఎలెక్ట్రికల్ కెమికల్స్ లిమిటెడ్ అనేకంపెనీ పెట్రోలైట్ ఫాక్టరీకి వెయ్యి ఎకరాలభూమిని కొత్తగూడెంవద్ద ఇచ్చారు. విశాఖపట్నంలోగల కోరమాండలు ఫెర్టిలైజర్సు పనికూడా సుస్థిరముగా సాగుతోంది. ఉత్పత్తి 1966 ఉత్తరార్థంలో సాధారణం కావచ్చు.

హైదరాబాదు కెమికల్సు అండ్ ఫెర్టిలైజర్సు వ్యవస్థకు ఆర్థికపరిస్థితిని అభివృద్ధి పరచుకొనేందుకై 1964 జులైలో రాష్ట్ర ప్రభుత్వం రు. 10 లక్షల ఋణాన్ని మంజూరుచేసింది. ఈ పద్దుత ఆర్థికసంవత్సరంలో కంపెనీ స్థితిలో తిరుగులను చూపించగలదని అనుకుంటున్నాం. 1962-63 లో నష్టం రు. 12 లక్షలు ఉంది.

పూర్వంనిజాం రాజ్యంలోని ఆంధ్ర పేపర్ మిల్సు వ్యవహారాలను చూసేందుకై ఒక జాయింట్ స్టాక్ కంపెనీ ఏర్పాటుచేయబడింది. ఈ కంపెనీ మరొక రు. 66 లక్షల పాటాదనం నిమిత్తమై త్వరలో ప్రజలను అభ్యర్థించబోతున్నది.

సింగరేణి బొగ్గుగనుల కంపెనీకి 1963-64 సంవత్సరం బాగా కలిసి వచ్చింది. రు. 55.50 లక్షల నికర లాభాన్ని ప్రకటించారు. కంపెనీకున్న తక్షణ ఆర్థిక బాధ్యతల నిమిత్తమై రాష్ట్రప్రభుత్వం తక్కువగడువుఋణాన్ని కింద 25 లక్షలను మంజూరుచేసింది. రూ. 54 లక్షల ఋణము 1964 జూన్ నెలలో వాటాధనముగా మార్చబడింది. బొగ్గుగనుల విస్తరణకై సరాసరి రు. 98 లక్షల మొత్తం వాటాధనంకింద పెట్టుబడి పెట్టటం జరుగుతుంది. ఈ మొత్తాన్ని కేంద్రప్రభుత్వం ఋణముగా సమకూర్చింది. కాగా అదే ఉద్దేశ్యంతో అదనముగా రు. 74 లక్షల పెట్టుబడి పెట్టుతున్నారు.

ఉన్న ఫ్యాక్టరీల విస్తరణకు కొత్త ఫ్యాక్టరీల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం 1963-64 లో 41 లైసెన్సులను మంజూరుచేసింది.

మనరాష్ట్రంలోనిముఖ్యపరిశ్రమల్లో పంచదార పరిశ్రమ ఒకటి. ఈపరిశ్రమకు రెండు కారణాలవలన ఆందోళనకరంగా ఉంది. (1) ఫ్యాక్టరీలన్నిటిలోనూ అత్యల్పంగా కనబడుతున్న రికవరీ. (2) ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిన పంచదార ధర, మద్రాసు రాష్ట్రంలో క్వింటాలుకు ఏడురూపాయలు పెంచి, మనరాష్ట్రంలో క్వింటాలుకు నామమాత్రంగా 75 పైసలు మాత్రమే పెంచింది. పంచదార పారిశ్రామికులు కేంద్రప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం సమర్థించింది. పరిశ్రమకు ఎక్కువ ఇబ్బంది కలగనిరీతిన ధరను కేంద్రప్రభుత్వము సవరించగలదని ఆశిస్తున్నాం.

ప్రయివేటురంగంలో నూలుమిల్లు లకుగాను ఇదివరకే 18 లైసెన్సులు మంజూరుచేయబడినై. కానీ ఈ ప్రాజెక్టుల పనిమాత్రం చురుగ్గా సాగటము లేదు.

పరిశ్రమలను పెంపొందించే విషయములో ప్రభుత్వం ఇండో-నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్స్ లిమిటెడ్ అనే ఒకకొత్త కంపెనీని ప్రారంభించింది. ఈకంపెనీ బాల్బేరింగ్సును తయారుచేస్తుంది. సమగ్రమైన గ్లాస్ ఫ్యాక్టరీకోసము అసోషియేటెడ్ గ్లాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనే మరొక కంపెనీకూడా ఏర్పాటుచేయబడింది. ఇన్సులేటర్సు ముడిఇనుము, పవర్ కేబుల్స్ తయారుచేసే విషయంలో ఆర్థిక సాంకేతిక భాగస్వామ్య కోసము సంప్రదింపులు జరుగుతున్నాయి. ఖమ్మంజిల్లాలో లోనకల్లువద్ద సిమెంటు ప్లాంటును ఏర్పాటుచేసే విషయమై ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ చురుగ్గా పని చేస్తోంది. ఇందు నిమిత్తమై ఒక కొత్త కంపెనీ ఏర్పాటుచేయబడింది. యంత్రాల కోసం ఆర్డర్లు పెట్టటం జరుగుతోంది. ఆస్బెస్టాస్, బేరైట్సు, రైఫ్లే క్వార్ట్జు, ఫెల్స్‌పార్ ఖనిజాల త్రవ్వకం కొనసాగుతూనేవుంది.

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమ చార్లకు రూ. 66.40 లక్షల వరకు ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ సహాయము సమకూర్చింది.

తక్కువ గడువు ఋణాలను చేనేత పనివారలకు సమకూర్చేందుకై వచ్చే యేడాది బడ్జెటులో రూ. 20 లక్షలు కేటాయించబడినవి.

ప్రభుత్వ ముద్రణాలయాన్ని పునర్నిర్మించటానికి కొత్త యంత్రాలను, కొత్త కట్టడాలను సమకూర్చటానికి ఉద్దేశించే మొత్తం ప్రాజెక్టుకు సుమారు కోటిరూపాయల ఖర్చు కావచ్చు. అంచెలవారీగా కొన్ని సంవత్సరాల్లో పూర్తి అవుతుంది.

ఉక్కు రేకులు బొగ్గు, కోక్ వగైరా ముఖ్యవస్తువుల విషయములో పరిస్థితి ఇంకా అసంతృప్తికరంగానేవుంటోంది. సిమెంటు విషయంలోమాత్రం కొంచెం మెరుగ్గా ఉన్నది. ఇందుపై అదనపు కేటాయింపులు చేయబడినయి. మూడునెలల మొత్తము కేటాయింపు ఇప్పుడు 1.2 లక్షల టన్నులు ఉన్నది అయినా ఇదికూడా అవసరానికన్న చాలాతక్కువగానేవుంది. రాష్ట్రంలో 1.5 లక్షల టన్నులకు గిరాకీ ఉంది.

గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టుల విషయంలో, సరసారావుపేట, వల్లగొండ, అనంతపురం మూడు ప్రాజెక్టు ప్రాంతాలలో రు. 1.04లక్షలు ఋణం కింద మంజూరు చేయబడింది.

జంటనగరాలల్లో నిరుద్యోగ పరిస్థితి చక్కబరిచేందుకై పది లక్షల రూపాయలను కేటాయించారు.

వ్యవసాయం

తీవ్రవ్యవసాయ అభివృద్ధి కార్యక్రమము ఇప్పుడు 18 నిర్దిష్ట జిల్లాలకు విస్తరించబడింది. నాల్గవ ప్రణాళికలో మిగతా 7 జిల్లాలకు కూడా వ్యాపిస్తుంది. తీవ్ర మిట్ట సేద్యానికై ఒక మన్సు పథకము ప్రారంభించబడింది. కొన్నపప్పు ధాన్యాలు, ప్రత్తి, వేరుశెనగలాంటి మెట్టపంటల ఉత్పత్తిని వర్షాలు తక్కువగా వుండే మెరక ఉల్లాల్లో అధికం చేసేందుకై ఈ పథకం ప్రయోగాత్మకంగా రూపొందించబడింది. ఇందు మూలముగా రాబి, ఖరీఫ్ పంట రాబట్టబడి నూటికి 15.5 పాళ్ళు పెరిగింది.

కృత్రిమ ఎరువుల, పెస్టిసైడ్ల వినియోగము బడ్జెటులో 19.17 కోట్ల మొత్తం కేటాయించబడింది. ఒక్క అమోనియం సల్ఫేట్ విషయములోనే పరిమాణాల లక్ష్యాలు ఈ ఏడాదికి, వచ్చే యేడాదికి వరుసగా 5.5 లక్షల టన్నులు, 6.0 లక్షల టన్నులు దేశములో తెగుళ్ళ మందుల వినియోగం ఇప్పుడు రూ. 6.0 కోట్ల దాకా వుంది. ఇదులో రూ. 1.25 కోట్లు మనరాష్ట్రములోనే ఖర్చు అవుతోంది.

వ్యవసాయ పనిముట్ల తయారీ కోసం సన్నయికోసం విడిగా ఒక వ్యవసాయిక పారిశ్రామిక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఒకటి ఉన్నది. ఈ కార్పొరేషన్ కు రు. 2 కోట్ల పెట్టుబడి, ఆమోదించబడిన పెట్టుబడి ధనం వుండవచ్చు. కేంద్రప్రభుత్వంకూడా దీనిలోపాల్గొనవచ్చు.

రైతులకు ఇంకొక్కువ ట్రాక్టర్లను పవర్ టిల్లర్సును సమకూర్చేందుకై వచ్చే ఏడాది బడ్జెటు కేటాయింపులలో అదనముగా రు.25 లక్షల మొత్తాన్ని ప్రత్యేకించాలని అనుకుంటున్నాం.

ప్రాంతీయ భాషలకోసం ఆందోళన జరపండి

రాష్ట్రాలకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ సూచన

మద్రాసు, ఫిబ్రవరి 24

భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శి దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఒక పత్రికటనచేస్తూ పత్రికలు తమ తమ రాష్ట్రాలలో ప్రాంతీయ భాషల్ని అధికార భాషలుగా చేసేందుకు ఆందోళన లేవదీయాలి కాని ఇంగ్లీషును కొనసాగించాలని కాదని తమిళం, తెలుగు, మళయాళం తదితర హిందీయేతర రాష్ట్రాలవారికి సూచించారు.

ఇక్కడి జనసంఘ్ కార్యాలయం ఈ పత్రికటనను పత్రికలకు విడుదల చేసింది.

ఆ పత్రికటనలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రస్తుతం భాషా విషయములో ప్రతిపాదించిన నాలుగు అంశాలను పేర్కొన్నది.

(1) భారతదేశంలోని 14 జాతీయ భాషలకు సమానప్రతిపత్తి (2) రాష్ట్రాలలో కార్యాలయాల పని వెంటనే ప్రాంతీయ భాషల్లో ప్రారంభించాలి. (3) కేంద్రస్థాయిలో హిందీరానివాళ్ళ కోసం ఇంగ్లీషును ఉపయోగించే అవకాశాన్ని కల్పించాలి. ఈ అవకాశం అధికార భాషా చట్టం కలగచేస్తుంది. అందువల్ల దానిని సవరించేఅవసరం లేదు. (4) యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ జరిపే పరీక్షలలో 14 భాషలలో పరీక్షలు వ్రాయడానికి అనుమతించాలి.

ఇక మద్రాసులో జరిగిన భాషా అల్లరుల వెనుక ఎవరిచేయి ఉందో-వారి ఉద్దేశ్యాలు ఏమిటో కనుక్కొనేందుకు వ్యాయ విచారణను జరిపించాలని చెబుతూ ఈ అల్లరులలో అధికారులు అతిగా కలిగించుకొన్నారనే ఆరోపణలపై ఇంకా ఆందోళనలో పాల్గొన్నారనే విషయంపై దర్యాప్తు జరిపించాలని ఆయన కోరారు.

దీన్‌దయాల్ ఉపాధ్యాయ జనసంఘ భాషా విషయమై "యుద్ధము" పత్రికటించిందని ప్రచురించబడిన కొన్ని వార్తలు పొరబాటుగా - తప్పుగా ఉన్నాయన్నారు.

.....

నర్సింగు విద్యలో బి.ఎస్.సి. డిగ్రీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

నర్సింగు విద్యలో ఉస్మానియా విశ్వవిద్యాలయము, ఇండోర్ విశ్వవిద్యాలయమూ బహూకరించే బి.ఎస్.సి. డిగ్రీని పరిగణించాలని భారత నర్సింగు విద్యా సమితి నిర్ణయించింది.

ప్రతి సంవత్సరం కొత్తగా సుమారు 5,000 కొత్త బావులుగాని, గొట్టపు బావులుగాని నిర్మించ బడుతున్నవి. ఋణపద్ధతిమీద 1964-65లో, 1965-66లో వరుసగా 5,880 పంపు సెట్లను, 5,625 పంపు సెట్లను సప్లయి చేయాలని సంకల్పించబడింది. ఆలస్యపు చెల్లింపుల పద్ధతిపైన పంపుసెట్లను విరివిగా కొనే విషయమై వ్యవసాయ శాఖ ఆలోచిస్తోంది.

రైతులు వివరణ అర్జీలను ఒక్కసారిగా నిర్ణయించేవిధానాన్ని రూపొందించాలని ప్రభుత్వము అనుకుంటోంది. ఈవిధానము ప్రకారం రైతు ఒక నిర్దిష్ట పరిమితిలోపల తనకు కావలసిన పరవతిని అవసరమైనప్పుడల్లా, ఏ అర్థికసంస్థ ద్వారాగాని, బ్యాంకుద్వారాగాని పొంద గలుగుతాడు. పరిశ్రమల్లో తదితర రంగాలలోని వ్యక్తులకు లభించే ఓవర్ డ్రాఫ్టు వసతుల పద్ధతుల ప్రకారమే రైతులు కూడా తమ ఋణాలను చెల్లించుకొనే వీలుకూడా కల్పించాలని ఉన్నది.

ప్రభుత్వము సమగ్ర పాల ప్రాజెక్టు ప్రాంతంలో తీవ్రస్థాయిని పశుగణాభివృద్ధి పథకాన్ని ప్రారంభించి ది. విజయవాడ వైపున తీరలంచేసే కేంద్రాలు నాలుగు ఏర్పాటు చేయబడినై. హైదరాబాదు వైపున పాలపరిశ్రమ ప్రధాన భవంతి 1965, మే నెలనాటికి పూర్తి అవుతుంది. 1965-66 కార్యక్రమపు లక్ష్యం ముఖ్యమైన సివిల్ పనులను అన్నిటిని పూర్తిచేయటము. హనుమాన్ జంక్షన్ వద్ద శీతలముచేసే కేంద్రము త్వరలో పనిచేయటము ప్రారంభము అవుతుంది. ఇందు మూలముగా హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాలకు అదనముగా రోజుకు 6,000 లీటర్ల పాలు లభించవచ్చు.

హైదరాబాద్‌లో సమగ్రమైన ఆఫీసును నెలకొల్పడానికై రిజిస్ట్రేషన్ ఆఫ్ ఇండియా నిశ్చయించింది. భవనాలు తయారవగానే ఇది పనిచేయడము ప్రారంభమవుతుంది.

సికింద్రాబాదు ప్రధాన కార్యాలయంగా ఒకప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలన్న మన అభ్యర్థనకు కేంద్రప్రభుత్వము ఎట్టకేలకు అంగీకరించింది.

1961 లో ప్రవేశపెట్టబడిన ముంబాయి తనపు పింఛన్ల పథకం ప్రకారము మంజూరుచేసే అధికారం బ్లాక్ లెవల్ మోటు ఆఫీసరు స్థాయికి ఇవ్వబడింది తగు సందర్భాలలో నిబంధనలను సడలించే అధికారం జిల్లాకలెక్టరుకు ఉంది.

వార్ధక్యపు పింఛనుల కేటాయింపు రు. 25 లక్షలనుంచి 40 లక్షలకు పెంచబడింది. అవసరమయితే ఇంకొక్కువ మొత్తాలు కూడా సమకూర్చబడుతవి.

బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రతిపక్ష నాయకుల వ్యాఖ్యలు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్ర 24

ప్రతిపక్ష నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు బడ్జెట్ పై వ్యాఖ్యానిస్తూ భైరోను రైతులపై అదనపు భూమిపన్ను, వినోదపుపన్ను పెంపకం, అమ్మకం పన్నుపై కొత్త సర్చార్జి, లాంటి అదనపు భారాలు వేసి ప్రజలపయి వేయటం అన్యాయంఅన్నారు. గోదావరి బారేజీ రెండో రైలు వంతెన గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించనే లేదని ఆయన పేర్కొన్నారు.

తెలుగు అధికార భాషగా త్వరలో చేయబోతున్నామనే నిర్ణయాన్ని ప్రస్తావించిన దురు సంతోషం వ్యక్త పరిచారు కూడా.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య

మరు తెచ్చుకొన్న అప్పులపయి వడ్డీ పెరుగుతోంది. తప్పితే ప్రజల సమస్యల పరిష్కారంలో పెరుగుదల కనపడటం లేదని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

ఆహార సమస్య, ధరల సమస్య గురించి ప్రస్తావించకపోవటం ఆశ్చర్యకరమే అవుతుంది. ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో తరుగు బడ్జెట్టును మామూలుగా ప్రవేశపెట్టరు అని శ్రీ ఆయన అన్నారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు

స్వతంత్రపార్టీ ముఖ్యులు శ్రీ పి. రాజగోపాల నాయుడు రైతులపయి అదనపు భారాన్ని నిందించారు. గ్రామాలకు ఏమీ సహాయం చేస్తున్నట్లు కనపడదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం తీసుకొనేలా చేయటములో రాష్ట్రం విఫలమైనట్లు కూడా ఆయన భావించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

అనేక ముఖ్యమయిన సమస్యల ప్రస్తావనలేకపోవటం జనరల్ కెమోక్రాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు.

మంత్రులు అడిగింది ఆట, పాడింది పాటలాయింది. పూర్తి బిడ్డెటు సంగతి మంత్రికి తెలియదు. ప్రజా సమస్యలు మంత్రి ఉపన్యాసములో ప్రతిబింబించటం లేదు మంత్రులు ఊహాప్రపంచంలోనివసిస్తున్నారు అనిఆయన విమర్శించారు.

శ్రీ మగ్దుం మొహియుద్దీన్

ఆహార సంక్షోభానికి మంత్రివర్యులు శాముతప్పి మిగతావాళ్ళు కారణమైనట్లు ప్రసంగించటం దురదృష్టకరమని మగ్దుం మొహియుద్దీన్ వ్యాఖ్యానించారు.

శ్రీ వి. పి. రాఘవాచారి

నిజామాబాద్‌లో మెడికల్ కాలేజీ, నాగార్జునసాగర్‌లో యింజనీరింగ్ కాలేజీ నెలకొల్పబానికోసం శుభమనీ విద్యార్థులు పెంచే ఉపాధ్యాయులకు లోపం ఇస్తే బావుంటుందనీ ప్రభుత్వం చేసే అప్పుల పెరుగుదల చూస్తూంటే భయ వేస్తూ దనీ శ్రీ వి. పి. రాఘవాచారి అన్నారు.

బొలారం నుంచి శ్రీ బాలయ్య ఎన్నిక రద్దు

ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు

సికింద్రాబాదు, ఫిబ్రవరి 24

బొలారం మునిసిపల్ నియోజక వర్గమునుంచి సికింద్రాబాదు కార్పొరేషన్ కౌంటు బోర్డు ఎన్నికలో జరిగిన శ్రీ బాలయ్య ఎన్నిక సక్రమమైనదని అతని ఎన్నికను రద్దుచేస్తూ ఏకసభ్య ట్రిబ్యునల్ నిన్నటిరోజున తీర్పు యిచ్చింది.

సిటీ సివిల్ కోర్టు జిల్లా జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి ఇచ్చిన తీర్పు ప్రకారము ఈ ఎన్నికలోజరిగిన బాలయ్య రైల్వే ఆఫీసులో పనిచేసే బాలయ్యను కానేనని మోసంచేశాడని నిరూపించబడింది.

సికింద్రాబాదు కంటోన్మెంటులోర్డు మాజీ సభ్యుడు శ్రీ ఎ. హీరాలాల్ ఎన్నిక పిటిషన్ పై పై తీర్పు ఇవ్వబడింది.

పిటిషనర్ తరపున అడ్వొకేట్లు శ్రీ కె. ఆర్. కుప్పుస్వామి, కె. ఆర్. నరసింహం వాదించారు. బాలయ్య తరపున అడ్వొకేట్ ఎన్. శ్రీ రామారెడ్డి వాదించారు.

— ....

శ్రీ అసద్‌కు వీడ్కోలు

హైదరాబాదు, ఫిబ్ర 24

'హిందూ' ఆంగ్ల దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్‌గా యిక్కడ పనిచేస్తున్న శ్రీ యమ్.ఏ. అసద్ మద్రాసుకు బదిలీఅయిన సందర్భంలో స్థానిక జర్నలిస్టులు వారికి నేటి సాయంత్రము ప్రెస్ క్లబ్‌లో వీడ్కోలు యిచ్చారు.

శ్రీ అసద్ గుణగణాలను పస్తుతిస్తూ పసంగించిన పలువురు వక్తలు ప్రతిభా విశేషాలు తమ వ్రాతలలో స్పష్టీకరించటానికి అనేక సున్నిత సంఘటనలు ఎదుర్కొన్నప్పుడు కూడా తమ ధాయాచిత్రాలద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్టు అయ్యేవిధంగా చిత్రించటంలో అనేక సందర్భాలలో శ్రీ అసద్ ప్రదర్శించిన ప్రతిభావిశేషాలకు సంబంధించిన కొన్ని సంఘటనలనుఉదాహరించారు. జర్నలిస్టు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బి. నాగేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ అసద్ తమకు జరిగిన సన్మానానికి ఉచిత రీతిన సమాధానము యిచ్చారు.

మార్చి 3 న పత్రికల ప్రచురణ నిలుపుదల

నిర్ణయాన్ని పునరాలోచించుమని పత్రికాధిపతులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

మార్చి 3 వ తేదీన దేశములోని పత్రికలన్నీ ఒకరోజుపాటు ప్రచురణ నిలిపివేయాలనే భారతీయ వార్తా పత్రికల సంస్థ నిర్ణయాన్ని పునరాలోచించుమని కోరుతూ కేంద్ర సమాచార ప్రచార శాఖా కార్యదర్శి నిన్నటిరోజున ఒక విజ్ఞప్తి చేశారు.

మిగతా అన్ని పారిశ్రామిక రంగాలలో దిగుమతులకు కోత విధించగా, ఒక్క న్యూస్‌ప్రింటు విషయములోనే కోతపెట్టని ప్రభుత్వ వైఖరిని అర్థము చేసుకోవాలని కోరారు.

పత్రికలు, ప్రచురణ సంస్థలు దేశంలో అభివృద్ధి కావాలనే ప్రభుత్వము వాంఛిస్తుందని, అయితే విదేశీ మారకముకొరత ఒక పెద్ద ఇబ్బందిగాపరిణమించిందని ఆయన తన లేఖలో అన్నారు.

ప్రచురణ కర్తలు కూడా ప్రభుత్వ పరిస్థితి గమనించి సహకారంతో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

.....

ఉత్తర ప్రదేశ్ మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం

లక్నో, ఫిబ్ర 24

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి విధానసభ ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలముగా 88 సభ్యులు-కావలసిన సంఖ్య కన్నా ఇద్దరు ఎక్కువగా- లేచినిలుచున్నారు.

ఉభయ పక్ష నాయకులతో సంప్రదించిన అనంతరం చర్చకు తేదీ నిర్ణయిస్తానని స్పీకరు ప్రకటించారు.

జనసంఘ సభ్యుడు శ్రీ శారదా భక్త సింగ్ ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.

సంయుక్త సోషలిస్టులు, రిపబ్లికన్లు కమ్యూనిస్టులు స్వతంత్రులు కలిసి ఇచ్చిన మరో అభినందన తీర్మానాన్ని ముందు తీసుకోకుండా అవిశ్వాసతీర్మానాన్నే స్పీకరు ముందుగా తీసుకొనడం దుకు సభలో తీవ్రమయిన చర్చ జరిగినది.

.....

విదేశాలకు చెల్లించవలసిన ఋణాలు

డిసెంబరు అఖరుకు 2328.48 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

1964 డిసెంబరు 31 నాటికి భారతదేశం తీసుకున్న ఋణాల క్రింద విదేశాలకు చెల్లించవలసి ఉన్న మొత్తం 2328.48 కోట్లు అని రాజ్యసభలో నేడు ప్రవేశపెట్టబడిన అధికార లెక్కలనుబట్టి వ్యక్తమైంది.

1966-67 లో ప్రారంభమయ్యే రాబోయే ప్రణాళికలో చెల్లించి వేయదలిచిన అసలు మొత్తం 687 కోట్లుఅని వడ్డీ మొత్తం 496.03 కోట్లనీ కూడా తెలుపబడింది.

భారతదేశానికి ఆయా విదేశాలలో ఉన్న సంపత్తి మొత్తం 1961 అంతానికి 42.44 కోట్లు ఉంది. ఇందులో పాకిస్తాన్‌లో రు. 15 కోట్లు, బిటన్‌లో రు. 12 కోట్లు, బహామాస్‌లో రు 4 కోట్లు, బర్మాలో 2.1 కోట్లు, మిగిలిన మొత్తాలు ఇతరదేశాలలోనూ ఉన్నాయి.

శాసనసభ్యుల వాయిదా తీర్మానాలు స్పీకర్ దృష్టికిరాని సంఘటన

"దురదృష్టకర"మైనదని శ్రీవావిలాల ప్రకటన

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్ర 24

మొదటి రోజుననే చర్చకురావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రము అసెంబ్లీ సమావేశమవడానికి మూడురోజులు ముందుగానే అసెంబ్లీ సచివాలయంలో సమర్పించుకొనబడిన వాయిదా తీర్మానాలు సభాధ్యక్షుని దృష్టికే రావపోవడము "దురదృష్టకర" విషయమని ప్రముఖ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య నేడు శాసనసభలో పేర్కొన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సభలో ప్రవేశించటమే తడవుగా తమ వాయిదా తీర్మానాలకు గురించి ప్రస్తావించిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బడ్జెట్ ప్రవేశపెట్టబోయేవరకు పెక్కు పర్యాయాలు వాటిని గురించి ప్రశ్నించారు ఈతీర్మానాలు తమదృష్టికిరాలేదని సభాపతి సమాధానం ఇవ్వడంతో నిరుత్సాహం ధ్వనించే గొంతుకతో శ్రీ గోపాలకృష్ణయ్య ఇదిదురదృష్టకరమనీ ఈ పొరపాటుకు స్పీకర్ అధికారుల సంజాయిషీ అడుగవలెనని కోరారు.

కార్యదర్శి ఆలస్యానికి గౌరవ సభ్యుడు ఆయనకు సంబంధించిన అధికారులకు ఫిర్యాదుచేయాలేగాని కార్యదర్శి సంజాయిషీకోరే అధికారము తమకులేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ఆ తరువాత వేమూరు నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసన సభకు శ్రీ కల్లూరు చంద్రమౌళి రాజీనామా సమర్పించిన విషయాన్ని సభకు తెలిపి స్పీకర్ ఇతర కార్యక్రమాన్ని కొనసాగించారు.

... —

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 24

ప్రభుత్వ రంగంలో ఏర్పరచే పరిశ్రమల్లో విదేశ నిపుణులకన్నా స్వదేశీ నిపుణులకే ప్రాధాన్యత ఇస్తామని ఇదే ప్రభుత్వ విధానమని లోకసభలో ప్రొఫెసరు హిరేన్ ముఖర్జీ ప్రశ్నకు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి జవాబిచ్చారు.

ఏ పరిశ్రమ నిర్మించటానికయినా స్వదేశీ సాంకేతిక నిపుణులంటే, విదేశీయులను రావిస్తటము జరగదని అంతకుముందు విద్యా మంత్రి శ్రీ ఛాగ్లా హామీ యిచ్చారు.

కాశ్మీర్, జమ్మూ రాష్ట్రంలో గత అక్టోబరు, డిసెంబరు నెలల్లో జరిగిన ప్రేలుళ్ళ సందర్భములో అరెస్టయిన అయిదుగురికి పాకిస్తానీ గూఢచారులతో సంబంధము దని, అనుమానము దని వారిపై మోపిన నేరం పరిశోధన స్థాయిలోవుందని దేశీయశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.ఎల్ పాండే తెలియచేశారు.

నెలకు 600 నుంచి 1200 రూపాయల వరకూ జీతం పుచ్చుకొనే ఉద్యోగులకు కొంత కరువుభత్యం ఇవ్వడం అనే విషయం గురించి చర్చించటానికి ఆర్థిక మంత్రి శ్రీ టి.టి.కె. లోకసభలో నిరాకరించారు.

ప్రజల కోరికపై మరొకసారి

రేపే గొప్ప విడుదల

అలీన ఫిల్మ్స్‌వారి:

చరణదాసి

(తెలుగు) (కొత్త ప్రింటు)

నా: నాగేశ్వరరావు సావిత్రి, ఎన్. టి. రామారావు అంజలి.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

నటరాజ్ - సికింద్రాబాద్

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్

శాసనసభ్యుల కోర్కెపై తిరిగి

రేపే సా॥ 2-30కు విడుదల

విజయా స్:

గుండమ్మ కథ

(తెలుగు)

నా: ఎస్. వి. రంగారావు, దేవిక, శివాజీగణేశన్ తదితరులు

దర్శకత్వం: పి. మాధవన్

సంగీతం: కె. వి. మహాదేవన్

రాజేశ్వర్ - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: మ॥ 10-30, 2-30, 6-00, 9-30

రాహుత్ — ముషీరాబాద్ రీగల్ — హైదరాబాద్

శుక్ర, శని, ఆది 8 ఆటలు: 8-00, 6-30, 9-30

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్

సైగాన్, ఫిబ్ర 24

యునైటెడ్ స్టేట్సు టెక్సాస్ టైటర్ విమానాలు యిక్కడ దీ 260 మైళ్లు తూర్పుదిశలోగల అన్‌ఖ సమీపంలోని పర్వతశకలమ పద్ద వియత్‌కాంగ్ సైనికులపైదాడిచేశాయి. వియత్‌కాంగ్ గెరిల్లాలు దక్షిణవియత్‌నామ్‌ను రెండుగాచీల్చడానికి ముందుకు వస్తున్నారని వారి ఉద్దతిని అణచడానికి విమానదారులు అవసరమవుతున్నాయని అమెరికన్ సైనిక వర్గాలు తెలుపుతున్నాయి.

రేపు సా॥ 2-30 నుండి

రాజేశ్వర్‌లో

శ్రీనివాస్ ఆర్టు ప్రొడక్షన్స్:

"మాంగల్యమే మగువధనం"

(తెలుగు)

నా॥ ఎస్. వి. రంగారావు, దేవిక, శివాజీగణేశన్ తదితరులు

దర్శకత్వం: పి. మాధవన్

సంగీతం: కె. వి. మహాదేవన్

రాజేశ్వర్ - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: మ॥ 10-30, 2-30, 6-00, 9-30

రాహుత్ — ముషీరాబాద్ రీగల్ — హైదరాబాద్

శుక్ర, శని, ఆది 8 ఆటలు: 8-00, 6-30, 9-30

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్

హిందూస్థాన్ స్ట్రైఫోర్డ్స్ లిమిటెడ్

బహదూర్ గర్

రోహటక్ జిల్లా- పంజాబ్.

అన్నివిధములైన కాటిరీ పరికరములు అనుమతిపొందిన డీలర్ల ద్వారా ఎక్స్‌స్టాక్ నుండి లభించును.

మెసర్స్: ఛాబిల్ దాస్ మ